ప్రజాశక్తి

శనివారం 22 జులై 2023 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

పల్నాడును వీడని వర్షాభావం

- 9 మండలాల్లో తీవ్ర లోటు
- చాలీచాలని వర్షాలతో సాగని సేద్యం

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

పల్నాడు జిల్లాలో వర్షాభావ పరిస్థితులు వెంటాడుతున్నాయి. రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నా పల్నాడు జిల్లాలో మాత్రం జల్లులు, ఒక మోస్తరు వర్షం మాత్రమే పడుతోంది. ఈ ఏడాది ఖరీఫ్‌లో ఇంతవరకు ఆశాజనకమైన పరిస్థితి ఏర్పడలేదు.

పల్నాడు జిల్లాలో మొత్తం 5.12 లక్షల ఎకరాల్లో ఖరీఫ్ పంటలు సాగవుతాయని అంచనా వేయగా ఇప్పటి వరకు కేవలం 54 వేల ఎకరాల్లోనే సాగు అయినట్టు అధికార వర్గాలు తెలిపాయి. ఇందులో 50 వేల ఎకరాల్లో పత్తి సాగవ్వగా నాలుగు వేల ఎకరాల్లో ఇతర పంటలేశారు. పల్నాడు జిల్లాలో జూన్‌లో 80.9 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా 81.3 మిల్లీ మీటర్లు నమోదైంది. జులైలో 131 మిల్లీ మీటర్లకు శుక్రవారం వరకు 53 మిల్లీ మీటర్ల వర్షపాతమే నమోదైంది. ఏడు మండలాల్లో దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడుతున్నాయి. కనీస వర్షపాతం నమోదు కాలేదు. జులైలో గత 21 రోజుల్లో మాచర్ల, వెల్దుర్తి, కారంపూడి, దుర్గి, నకరికల్లు, రొంపిచర్ల, ముప్పాళ్ల, నాదెండ్ల, యడ్లపాడు అంతేగాక పలు మండలాల్లో కనీస వర్షపాతం నమోదు కాలేదు. 9 మండలాల్లో 10 నుంచి 20 శాతం వర్షం కూడా కురవలేదు. అచ్చంపేట, ఈపూరు, బొల్లాపల్లి మండలాల్లో ఈనెలలో కనీస వర్షంకు మించి వర్షాలు కురిశాయి. మిగతా 16 మండలాల్లో ఒక మోస్తరుగా వర్షాలు కురిశాయి. 16 మండలాల్లో 60 నుంచి 70 శాతం తక్కువగానే వర్షపాతం నమోదైంది. గత నెలలో కురిసిన యడ్లపాడు, చిలకలూరిపేట, మాచవరం, నాదెండ్ల, పెదకూరపాడు, సత్తెన పల్లి, అమరావతి, నరసరావుపేట, నకరికల్లు, ముప్పాళ్ల తదితర మండలాల్లో వర్షాలు ఆశాజనకంగా ఉండటం వల్ల ఈ ప్రాంతాల్లో పత్తి సాగు ప్రారంభించారు. జులై నెలలో ఈ మండలాల్లో కూడా సరైన వర్షాలు కురవలేదు. అలాగే ఇప్పటి వరకు మిర్చి సాగుపై రైతులు ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు.

మిర్చికి ఆశాజనకమైన ధరలున్నా వర్షాభావంతో పాటు రానున్న నెల రోజుల్లో కృష్ణా ఎగువ ప్రాంతం నుంచి నాగార్జున సాగర్‌కు నీటి ప్రవాహం వస్తుందన్న గ్యారంటీ లేకపోవడంతో రైతులు ఆచితూచి వ్యవహరిస్తున్నారు. గతేడాది జులై 20 కల్లా నాగార్జునసాగర్‌కు వరద ప్రవాహం వచ్చింది. ఈఏడాది ఎప్పటికి వరద వస్తుందనేది ప్రశ్నార్ధకంగా మారింది. మరోవైపు నాగార్జున సాగర్ నుంచి తాగునీటి అవసరాల పేరుతో గురువారం రాత్రి కాల్వలకు నీరు విడుదల చేశారు. వారం పాటు దాదాపు నాలుగు టిఎంసిల నీరు విడుదల చేస్తారని చెబుతున్నారు. గురువారం ఉదయం నుంచి శుక్రవారం ఉదయం వరకు పల్నాడు జిల్లాలో వివిధ ప్రాంతాల్లో జల్లులతో కూడిన స్వల్ప వర్షం కురిసింది. మాచవరంలో 8.2, బెల్లకొండలో 6.4 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు అయింది. మొత్తంగా జులైలోనెలలో 24 మండలాల్లో కనీస వర్షపాతం నమోదు కాలేదు.

గుంటూరుజిల్లాలో మోస్తరుగా వర్షాలు

గుంటూరు జిల్లాలో గత 24 గంటల్లో జల్లులతోకూడిన ఒక మోస్తరువర్షం కురిసింది. తాడికొండలో అత్యధికంగా 22.4 మిల్లీ మీటర్ల వర్షం నమోదవగా మిగతా ప్రాంతాల్లో స్వల్పవర్షం కురిసింది. గుంటూరు జిల్లాలో జూన్ మొత్తం 97.1 మిల్లీ మీటర్లవర్షం కురవాల్సి ఉండగా 105.8 మిల్లీ మీటర్లు కురిసింది. జులైలో 164.9 మిల్లీ మీటర్ల వర్షపాతం అవసరం శుక్రవారం వరకు 150 మిల్లీ మీటర్లు నమోదైంది.

తాడేపల్లిలో ఐద్వా నిరసన

మణిపూర్ ఘటనపై ఆగ్రహం

పలుచోట్ల నిరసనలు - కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, మోడీపై విమర్శలు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా విలేకర్లు

మణిపూర్ అత్యాచార ఘటనను నిరసిస్తూ జిల్లాలోని పలుచోట్ల శుక్రవారం నిరసనలు తెలిపారు. ఇందులో భాగంగా తాడేపల్లి పట్టణంలోని సుందరయ్యనగర్ లీలా సుందరయ్య కళావేదిక వద్ద ఐద్వా ఆధ్వర్యంలో మహిళలు ప్లకార్డులతో నిరసన తెలిపారు. మోడీ పాలనలో మహిళకు రక్షణ లేదని, ఇప్పటికైనా ప్రధాన మంత్రి నోరు విప్పాలని, మణిపూర్ రావణకాష్టాన్ని నిలుపుదల చేయాలని నినదించారు. జానపద వృత్తి కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జగన్ ఆలపించిన గీతాలు మహిళలను కంటతడి పెట్టించాయి. కార్యక్రమంలో ఐద్వా పట్టణ కార్యదర్శి పి.గిరిజ, కె.ఉషారాణి, సుధ, కె.విజయలక్ష్మి, కె.రత్నం, జి.అరుణ, యు.జ్యోతి, కె.బేబి, ఎన్.రేణుక, సిఐటియు నాయకులు కె.కరుణాకరరావు, ఎస్‌కె బాష, బి.రామారావు, కొండబాబు పాల్గొన్నారు. గుంటూరులో అవగాహన సంస్థ ఇర్వహించిన సమావేశంలో విద్యావేత్త సింగరయ్య మాట్లాడుతూ మణిపూర్‌లో పరిస్థితులు ఎంత భయంకరంగా ఉన్నాయో కుకీ మహిళను నగ్నంగా ఊరేగింపు, అత్యాచారం ఘటన చెబుతుందని ఆందోళన



గుంటూరులో కాంగ్రెస్ నిరసన

వెలిబుచ్చారు. కేంద్ర ప్రభుత్వంపై దేశం యావత్తు కోపంగా ఉందన్నారు. ఈ ఘటనను సుప్రీం కోర్టు సుమోటోగా స్వీకరించిన తర్వాత ప్రదాని స్పందించారన్నారు. విశ్రాంత అధికారి వికెడి మల్లేశ్వరరావు మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రదాని మోదీ అన్ని పార్టీల ప్రతినిధులతో మణిపూర్ వెళ్లి పరిస్థితులు చక్కదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో విద్యావేత్త చంద్రయ్య, తిరుపతయ్య పాల్గొన్నారు. మంగళగిరి పార్క్ రోడ్డులోని ఇమ్మానుయేలు చర్చి వద్ద మెట్రో

2లో

24న విజయవాడలో ఆవాజ్ నిరసన

మాట్లాడుతున్న చిష్టీ, ఇతర నాయకులు

ప్రజాశక్తి-గుంటూరు

ముస్లిమ్ మైనార్టీలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ ఈనెల 24న విజయవాడలో జరిగే నిరసనను జయప్రదం చేయాలని అవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.ఎ.చిష్టీ కోరారు. శుక్రవారం బ్రాడీపేటలోని గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో చిష్టీ మాట్లాడుతూ విజయవాడ అలంకార్ సెంటర్‌లోని ధర్నా చౌక్‌లో ఉదయం 10 గంటలకు నిరసన కార్యక్రమం ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాలకే పరిమితమై మైనారిటీలకు సంబంధించిన ప్రత్యేకమైన సంక్షేమ పథకాలు ఏవీ అమలు చేయట్లేదని చెప్పారు. జనాభా ప్రాతిపదికన సబ్‌ప్లాన్ చట్టం అమలు చేయాలని, ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో 10 శాతం రిజర్వేషన్లు, అన్యాక్రాంతమైన వక్ఫ్ బోర్డు భూముల పరిరక్షణ, ఉర్దూ భాషాభివద్ధి, విద్యా అర్హతతో నిమిత్తం లేకుండా ప్రతి పేద ముస్లిమ్ కుటుంబానికి దుల్హన్ పథకం ద్వారా రూ.లక్ష ఇవ్వాలని, విదేశీ విద్యను కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు. వీటి సాధన కోసం చేపట్టే నిరసనలో రాష్ట్రంలోని ముస్లిమ్ ప్రజానీకమంతా కదలి రావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఆవాజ్ జిల్లా అధ్యక్షులు షేక్.బాషా, రాష్ట్ర కమిటీ సభ్యులు షేక్.ఖాశింవలి, నగర అధ్యక్షులు షేక్ సైదా పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ పి.మధు, వేదికపై లక్ష్మణరావు, రామారావు, ఝాన్సీ తదితరులు

మణిపూర్ హింసాత్మక ఘటనలకు బిజెపినే కారణం

- సింహాద్రి బసవపున్నయ్య జయంతి సభలో మాజీ ఎంపీ పి.మధు
- ఉచిత మహాప్రస్థానం వాహనం కాజా, నంబూరు గ్రామాలకు అంకితం

వార్త మెయిన్‌లో

హత్యాయత్నం కేసులో మూడేళ్ల జైలు

డైట్ క్యాంటీన్ నిర్వహణపై సూపరింటెండెంట్ ఆగ్రహం

2 లో

విద్యార్థినిని పరామర్శిస్తున్న శంకర్‌నాయక్

గురుకులాల్లో టీచర్, సిబ్బంది కొరత

ఎస్టీ కమిషన్ సభ్యులు శంకర్ నాయక్ గాయపడ్డ విద్యార్థినికి పరామర్శ

ప్రజాశక్తి - వినుకొండ

గురుకుల సంక్షేమ పాఠశాలలో లోపాలపై గురుకుల సంక్షేమ శాఖ కార్యదర్శి, పల్నాడు జిల్లా కలెక్టర్‌కు సిఫార్సు చేస్తానని ఎస్టీ కమిషన్ సభ్యులు వాకడావత్ శంకర్ నాయక్ అన్నారు. ఈనెల 16వ తేదీన స్థానిక గురుకుల పాఠశాలలో ప్రమాదవశాత్తు సాంబారులో పడి గాయపడి ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని

2లో

కౌలు గుర్తింపు కార్డులపై మాట్లాడుతున్న నాయకులు

సిసిఆర్‌సి కార్డు కోసం జగనన్న సురక్షలో విన్నపం

ప్రజాశక్తి - నకరికల్లు

మండలంలోరని చేజర్లలో శుక్రవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో కౌలు గుర్తింపు కార్డులపై కౌలురైతు సంఘం, రైతుసంఘం నాయకులు ప్రశ్నించారు. భూ యజమానికి సంబంధం లేకుండా కౌలు రైతులకు సిసిఆర్‌సి కార్డులను ఇవ్వాలని, బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని రైతు సంఘం నాయకులు ఈఊరి అప్పిరెడ్డి కోరారు. కార్యక్రమంలో కౌలురైతు సంఘం నాయకులు జి.పిచ్చారావు, ఎ.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

డాక్టర్ వై షేక్‌నుసన్మానిస్తున్న నాయకులు

ఘనంగా డాక్టర్ షేక్ పుట్టినరోజు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

వైసిపి డాక్టర్ల విభాగం అధ్యక్షులు డాక్టర్ వై. షేక్ జన్మదిన వేడుకలను స్థానిక వైసిపి కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, మేయర్ కావటి మనోహర్ నాయుడు, ఎమ్మెల్యే మద్దాలి గిరి, మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు బత్తుల దేవానంద్ తదితరులు డాక్టర్ షేక్‌ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ రాష్ట్రంలో వైద్యరంగం అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. నాలుగేళ్లలో 49 వేల మందిని వైద్యరంగంలో నియమించినట్టు చెప్పారు.

కౌన్సిలర్‌పై కుక్కల దాడి

ప్రజాశక్తి - చిలకలూరిపేట

కుక్కల బెడద తీవ్రంగా ఉందని కౌన్సిలర్లందరూ చెబుతన్నా అధికారులు, చైర్మన్ పట్టించుకోవడం లేదని, మున్సిపల్ ఫ్లోర్ లీడర్, గంగా శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం తాను గణపవరము నుంచి చిలకలూరిపేటకు ద్విచక్ర వాహనంపై వస్తుండగా నక్క వాగు సమీపంలో కుక్కలు దాడి చేశాయని తెలిపారు. ఏప్రిల్‌లో జరిగిన కౌన్సిల్ సమావేశంలో 8, 10, 22 వార్డుల కౌన్సిలర్లు కుక్కల బెడదను ప్రస్తావించారని, అయినా అధికారులు, అధికార పార్టీ నాయకుల్లో చలనం లేదని విమర్శించారు. ఇప్పటికైనా స్పందించి ప్రజల్ని కాపాడాలని కోరారు.

గురుకులాల్లో టీచర్, సిబ్బంది కొరత

(మొదటి పేజీ తరువాయి)

మూడవత్ అంజలి బాయిని శంకర్ నాయక్ శుక్రవారం పరామర్శించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని చెప్పారు. పాఠశాలల్లో టీచర్లు, సిబ్బంది కొరత ఉన్నట్లు గుర్తించామని, దీన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. తొలుత గిరిజన సంక్షేమ ఆయన పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు. విద్యార్థినులతో మాట్లాడి భోజనం, ఇతర అంశాలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ కిరణ్‌కుమార్, సిఐ సాంబశివరావు, ఎంఇఒ జప్రుల్ల ఖాన్, వార్డెన్లు పాల్గొన్నారు.

మణిపూర్ ఘటనపై ఆగ్రహం

(మొదటి పేజీ తరువాయి)

రీజియన్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ పాస్టర్ బొంతపురి రవి ప్రకాష్ ఆధ్వర్యంలో నిరసన సమావేశం నిర్వహించారు. మణిపూర్ ఘటనలపై బిజెపి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ప్రధాని మోడీ నీరో చక్రవర్తిలా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. పాస్టర్లు పి.దయా రత్నకుమార్, డి.నాగయ్య, బి.సాల్మన్‌రాజు, ఎం.భాస్కరరావు, కె.వినయ్‌కుమార్, ఎన్.బాలస్వామి, కె.ప్రశాంత్‌రాజు, జి.లూథర్ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గుంటూరులోని లాలాపేట హిమనీ సెంటర్‌లో శుక్రవారం ర్యాలీ చేశరు. పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్‌వలి మాట్లాడుతూ రాష్ట్రపతి జోక్యం చేసుకుని అక్కడ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలన్నారు. మహిళలకు ఇచ్చే రక్షణపై ప్రధాని మోడీ పార్లమెంటులో కనీసం సమాధానం చెప్పలేకపోయారని అన్నారు. జిల్లా అధ్యక్షులు ఎల్.ఈశ్వరరావు, నగర అధ్యక్షులు షేక్ ఉస్మాన్, నాయకులు చంద్రపాల్, సందీప్, జక్క శ్రీనివాస్ పాల్గొన్నారు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో లాడ్జి సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించాలని, ప్రధాని మోడి రాజీనామా చేయాలని, హైకోర్టు న్యాయమూర్తితో విచారణ చేయించాలని, జాతీయ మానవ హక్కుల కమిషన్, జాతీయ ఆదివాసీల కమిషన్ వెంటనే మణిపూర్‌లో పర్యటించాలని నాయకులు కోరారు. ఆర్‌ఎస్‌ఎస్, బజరంగ్‌దళ్, వారి అనుబంధ సంఘాలు పెద్ద ఎత్తున ఆదివాసీలు నివసిస్తున్న ప్రాంతాలపై

మూకమ్మడి దాడులు చేస్తూ చర్చిలను కూల్చివేస్తూ అనేక మందిని చంపేస్తూ భయభ్రాంతుల గురిచేస్తున్నా కేంద్రప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ప్రముఖ న్యాయవాది వైకే, వివిధ సంఘాల నాయకులు జి.ఆర్ భగత్ సింగ్, జె.శ్రీనివాసరావు, జి.ప్రభుదాస్, యు.సాంబశివరావు పాల్గొన్నారు.

డైట్ క్యాంటీన్ నిర్వహణపై సూపరింటెండెంట్ ఆగ్రహం

వైద్యులకు నాణ్యమైన భోజనం సరఫరాకు ఆదేశాలు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

పి.జి.విద్యార్థులతో మాట్లాడుతున్న డాక్టర్ కిరణ్‌కుమార్

గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్)లో వైద్యుల కోసం ఏర్పాటు చేసిన భోజనశాల అధ్వానంగా తయారైంది. క్యాంటిన్ కాంట్రాక్టరుపై వైద్యులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. 75 మంది డ్యూటీ డాక్టర్లకు సరిపడ ఆహారపదార్థాలు ఇవ్వడంలేదని వైద్యులంటున్నారు. క్యాంటీన్‌ను జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ శుక్రవారం తనిఖీ చేయగా ఆ సమయంలో అక్కడున్న పీజీ వైద్య విద్యార్థులు ఫిర్యాదు చేయడంతో ఇవన్నీ బయట పడ్డాయి. డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఒక్కో వైద్యునికి రూ.10 చొప్పున కాంట్రాక్టర్‌కు ప్రభుత్వం చెల్లిస్తోందని, దానికి సరిపడా భోజనం పెట్టడం లేదని ఫిర్యాదులు అందాయని చెప్పారు. ఉదయం, మధ్యాహ్నం, రాత్రి మూడు పూటల మెనూ ప్రకారం భోజనం అందించాలని, లేకుంటే సహించబోమని చెప్పారు. క్యాంటీన్‌లో రాత్రికి రాత్రే రంగులు వెయ్యాలని, రెండు ఏసీలు ఏర్పాటు చేయాలన ఆదేశించారు. డైనింగ్ టేబుల్స్‌తో పాటు 20 కుర్చీలను సమకూర్చాలని, పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని చెప్పారు. ప్రతి వైద్యునికి క్యారజ్‌లో భోజనం అందించాలని, ఇందుకు 50 క్యారజ్‌లను వెంటనే కొనాలని ఆదేశించారు. కార్యక్రమంలో సివిల్ సర్జన్ ఆర్‌ఎంఒ డాక్టర్ సతీష్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ ఆశా సజని పాల్గొన్నారు. ఇదిలా ఉండగా గోడలపై ఉన్న స్టిక్కర్లను తొలగించాలని సూపరింటెండెంట్ గురువారం ఆదేశాలు జారీ చేసినా శానిటేషన్ సిబ్బంది తొలగించక పోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిశుభ్రమైన వాతావరణం కల్పించకుంటే కఠిన చర్యలు ఉంటాయని సిబ్బందిని హెచ్చరించడంతో వెంటనే గోడలన్ని శుభ్రం చేశారు.

మణిపూర్ హింసపై దిద్దుబాటు చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి-గుంటూరు

మణిపూర్ రాష్ట్రంలో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించి, అత్యాచారం ఘటనను, ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ మచిలీపట్నం డివిజన్ మహిళా విభాగం కో-కన్వీనర్ ఎన్.సుధారాణి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇద్దరు యువతులను వివస్త్రులను చేసే స్థాయికి దిగజారుతుంటే విశ్వగురువులమని ప్రగల్భాలు పలికే పెద్దలు ఏం చేస్తున్నట్లు అని ప్రశ్నించారు. స్త్రీలకు లభించే గౌరవమే ఆ ప్రాంతపు నాగరికత అభివృద్ధికి ప్రతీక అని చెప్పిన మహనీయుల మాటలను మంటగలిపే కుసంస్కారం దిశగా నేటి సమాజం ఎదుగుతోందా? అనే అనుమానం కలుగుతోందని ఆవేదన వెలిబుచ్చారు. 72 రోజులుగా ఆ రాష్ట్రంలో ఇంటర్నెట్‌ను షట్‌డౌన్ చేయకుండా ఉండి ఉంటే ఇది వరకే ఈ దురాగతాన్ని దేశమంతా వీక్షించి ఉండేదని అభిప్రాయపడ్డారు. మూడు మాసాలుగా చెలరేగుతున్న మణిపూర్ హింసలను నిర్లక్ష్యం చేయడం వలన సమస్య మరింత జటిలమై మానవజాతి ఉనికికే ప్రమాదం వచ్చేలా ఉందని, కేంద్ర ప్రభుత్వం తగు రీతిలో స్పందించి దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

హత్యాయత్నం కేసులో మూడేళ్ల జైలు

ప్రజాశక్తి - గుంటూరు లీగల్ : అప్పు డబ్బు వివాద నేపథ్యంలో జరిగిన హత్యాయత్నం కేసులో ముద్దాయికి మూడేళ్లు జైలు శిక్ష, రూ.వెయ్యి జరిమాన విధిస్తూ నాలుగో అదనపు అసిస్టెంట సెషన్ జడ్జి ఎం.కుముదిని శుక్రవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ వివరాల ప్రకారం.. గడ్డం సుజాత తన భర్తతో కలిసి గుంటూరు అమరావతి రోడ్డులోని ఆంజనేయపేటలో నివాసం ఉంటున్నారు. వీరికి అబ్బాయి, అమ్మాయి సంతానం కాగా ఇద్దరికీ వివాహం చేశారు. సుజాత తన అన్నయ్య కుమారుడు మున్నంగి రమేష్‌రెడ్డికి పదేళ్ల క్రితం రూ.50 వేలు అప్పుగా ఇచ్చారు. ఆ డబ్బులు తిరిగి ఇవ్వాలని ఎన్నిసార్లు అడిగినా ఇవ్వలేదు. రమేష్‌రెడ్డి తనకున్న ఆస్తులు మొత్తం అమ్ముకున్నాడు. సుజాత అప్పు మాత్రం తీర్చులేదు. దీంతో సుజాత గట్టిగా ప్రశ్నించగా డబ్బులు ఇవ్వనని రమేష్‌రెడ్డి తేల్చి చెప్పాడు. సుజాత చెల్లెలు కుమారుడు వంగల సాంబిరెడ్డి, రమేష్‌రెడ్డి, శంకరరెడ్డి మందు తాగుతూ స్నేహంగా ఉంటారు. ఈ క్రమంలో 2018 ఏప్రిల్ 25న సుజాత ఇంటికి వంగల సాంబిరెడ్డి వెళ్లి రమేష్‌రెడ్డి డబ్బులు ఇవ్వడని, ఏమి చేసుకుంటారో చేసుకోవాలని చెప్పాడు. ఆ సమయంలో సుజాత ఇంట్లో ఉన్న ఆమె కుమారుడు నరసింహారెడ్డికి, సాంబిరెడ్డికి వివాదం కావడంతో సుజాత ఇద్దరినీ చెరొక దెబ్బ కొట్టి అక్కడ నుంచి పంపించారు. ఈ నేపథ్యంలో 2018 ఏప్రిల్ 26న రాత్రి పది గంటల సమయంలో సుజాత ఇంటికి వంగల సాంబిరెడ్డి, రమేష్‌రెడ్డి, శంకరరెడ్డి వెళ్లారు. శంకరరెడ్డి కత్తితో విచక్షణారహితంగా సుజాతను పొడిచాడు. ఆమె గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందారు. దీనిపై అరండల్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేయగా హత్యాయత్నం కేసు నమోదు చేశారు. దర్యాప్తు అనంతరం పోలీసులు కోర్టులో ఛార్జిషీటు దాఖలు చేశారు. కేసు విచారణకు ముందే సాంబిరెడ్డి, రమేష్ రెడ్డి మృతి చెందాడు. శంకరరెడ్డిపై నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి పైవిధంగా తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ తరుపున ఆకుల జ్యోష్ణ వాదించారు. సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టడంలో కానిస్టేబుల్ కె.శివనాగేశ్వరరావు సహకరించారు.

గుంటూరు జిల్లాలో 769 మందికి నేతన్న నేస్తం

ప్రజాశక్తి-గుంటూరు

చెక్కును అందచేస్తున్న కలెక్టర్, ప్రజాప్రతినిధులు

చేనేత కార్మికులు తమ సొంత మగ్గాలను ఆధునీకరణ చేయటానికి మెరుగైన ఉత్పత్తి సాధించేందుకు, మరమగ్గాల పోటీ నుండి తట్టుకొని, ఆర్థిక జీవన ప్రమాణాలను పెంపొందించుకునేందుకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి వైయస్సార్ నేతన్న నేస్తం పథకం ద్వారా లబ్ధి చేకూరుస్తున్నారని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం తిరుపతి జిల్లా వెంకటగిరి నుండి ముఖ్యమంత్రి ఐదో విడత నేతన్న నేస్తం నిధులు బటన్ నొక్కి జమచేసే కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారాన్ని కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, చంద్రగిరి ఏసురత్నం, ఎమ్మెల్యే కిలారు రోశయ్య తదితరులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ఐదో విడతలో 769 మంది లబ్దిదారులకు రూ.1.84 కోట్లు అందించినట్లు చెప్పారు. ఐదు విడతల్లో రూ.7.79 ఆర్థిక లబ్ది చేకూర్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ మండేపూడి పురుషోత్తం, జీడీసీసిబి చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు, ఎన్‌ఆర్డీఇసి డైరెక్టర్ కొత్త చినపరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్, జిఎంసి డిప్యూటీ మేయర్ బాలవజ్ర బాబు పాల్గొని లబ్ధిదారులకు మెగా చెక్కును అందచేశారు. జిల్లా చేనేత, జౌళిశాఖ అధికారులు శ్రీధర్‌బాబు, రాఘవరావు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

ప్రతినెలా 3వ శుక్రవారం ఉద్యోగస్తుల గ్రీవెన్స్‌లో భాగంగా కలెక్టరేట్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్పందన హాలులో 'ఎంప్లాయీస్ గ్రీవెన్స్'ను శుక్రవారం నిర్వహించారు. వివిధ శాఖలు, సచివాలయాల సిబ్బంది మొత్తం 60 ఆర్జీలను జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్‌కు అందజేశారు. అర్జీలలో సచివాలయ సిబ్బంది బదిలీలు, శాఖాపరమైన సమస్యలు వంటివి ఉన్నాయి. కార్యక్రమంలో డిఆర్‌ఒ వినాయకం పాల్గొన్నారు.

భూములపై ఎస్టీలకు హక్కులు కల్పించాలి

పల్నాడు జిల్లాలో రాజుపాలెం, మాచవరం మండలాల పరిధిలో 2005 కంటే ముందు సాగులో ఉన్న అటవీ సాగు భూములకు గిరిజనులకు హక్కులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ఆదేశించారు. రెండు మండలాల్లో 54 మంది ఎస్టీలు 104.26 ఎకరాలను సాగు చేసుకుంటున్నారని చెప్పారు. ప్రపంచ గిరిజన దినోత్సవం రోజున వారికి పట్టాలిచ్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం, అటవీ శాఖాధికారి రామాచంద్రరావు, సత్తెనపల్లి, గురజల ఆర్‌డిఒలు రాజకుమారి, అద్దయ్య, గిరిజన సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

భార్యను హతమార్చిన భర్త

భర్త నవీన్, భార్య సల్మా

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

కుటుంబ కలహాల నేపథ్యంలో భార్యను భర్త హత్య చేసిన సంఘటన నిడుబ్రోలు ప్రాంతంలో సంచలనం రేపింది. పొన్నూరు మున్సిపల్ పరిధిలోని నిడుబ్రోలు పదో వార్డుకు చెందిన గుర్రపు శాల నవీన్ రేషన్ బియ్యం పంపిణీ చేస్తూ జీవనాన్ని కొన సాగిస్తున్నాడు. ఇతనికి ఎనిమిదేళ్ల క్రితం చిలకలూరిపేట కు చెందిన షేక్ సల్మాతో ప్రేమ వివాహమైంది. మృతురాలు సెయింట్ థామస్ కేరళ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో టీచ రుగా పనిచేస్తోంది. వీరికి నేహా ప్రసన్న కుమార్తె ఉంది. కుటుంబ కలహాల నేపథ్యంలో ప్రతిరోజు తన భార్యను హింసించేవాడు. శుక్రవారం సాయంత్రం కూడా తప్ప తాగి ఇంటికి వచ్చిన నవీన్, సల్మాను కొట్టడంతో ఆమె తలకు తీవ్ర గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందింది. క్లూస్ టీం ఆధారాలను సేకరిస్తోంది. పట్టణ సీఐ బాబి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

21న ఎపిఎన్‌జిఒ కౌన్సిల్ సమావేశాలు

ఎపిఎన్‌జిఒ రాష్ట్ర అధ్యక్షులు బండిశ్రీనివాసరావు

ప్రజాశక్తి-గుంటూరు

విజయవాడలో ఆగస్టు 21న నిర్వహిస్తున్న ఏపీఎన్‌జిఒ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలను విజయవంతం చేయాలని ఎపిఎన్‌జిఒ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బండి శ్రీనివాసరావు, కెవి.శివారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం యూనియన్ గుంటూరు జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావు అధ్యక్షతన స్థానిక ఎన్‌జిఒ హోమ్‌లో నిర్వహించారు. సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సమావేశం ఏర్పాట్లపై చర్చించారు. బండి శ్రీనివాసరావు మాట్లాడుతూ కౌన్సిల్ సమావేశాలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌లాల్ హాజరు అవుతారని తెలియజేశారు. రాష్ట్రం నలుమూలల నుండి వేలాదిగా ఉద్యోగులు హాజరవుతారన్నారు. మూడు సంవత్సరములకు ఒకసారి జరిగే ఉద్యోగుల సర్వసభ్య సమావేశానికి సిఎం హాజరవ్వటం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి శెట్టిపల్లి సతీష్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్. నాగూర్‌షరీఫ్, ఎన్.వి.రమణ, రాష్ట్ర కోశాధికారి ఏ.రంగారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ విద్యార్థిని ఆత్మహత్య

మృతురాలు దివ్య భారతి

ప్రజాశక్తి - నకరికల్లు

కస్తూర్బా బాలికల పాఠశాలలో ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న బాలిక ఎలకల పేస్టును మజ్జిగలో కలుపుకుని తాగి మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. ఇన్చార్జ్ ఎస్సై బాలకృష్ణ తెలిపిన వివరాలు ప్రకారం రెంటచింతల గ్రామానికి చెందిన కొత్తపల్లి దివ్య భారతి(16) నకరికల్లు కస్తూరిబా గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ చదువుతోంది. రాత్రిపూట పీడకలలు ఎక్కువగా వస్తున్నాయని పాఠశాల నుండి ఈ నెల 8వ తేదీన గుండ్లపల్లి లోని తన నాయనమ్మ వాళ్ళింటికి వెళ్లి ఉంటోంది. 12వ తేదీన ఎవరికి చెప్పకుండా ఎలకల పేస్టు మజ్జిగలో కలుపుకొని తాగింది. బాలిక నీరసంగా ఉండటం గమనించిన ఆమె కుటుంబ సభ్యులు ఆమెను 20వ తేదీన నరస రావుపేట ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతున్న బాలిక మృతి చెందింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌ఛార్జి ఎస్సై తెలిపారు.

సిఎం సభా ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి - తుళ్లూరు

ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రాజధాని అమరావతిలోని మంగళగిరి మండలం కృష్ణాయపాలెం లే ఔట్ లో గహ నిర్మాణాలకు శంకుస్థాపన,తుళ్ళూరు మండలం వెంకటపాలెంలో నిర్వహించనున్న బహిరంగ సభ ఏర్పాట్లను శుక్రవారం జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, శాసన మండలి సభ్యులు తలశిల రఘురాం, మురుగుడు హనుమంత రావు, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మ తో కలసి పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్ డి వో ప్రభాకర్ రెడ్డి,హౌసింగ్ పీ డీ వేణుగోపాల్,డిఆర్ డిఎ పీడీ డి హరి హరనాథ్,డ్వామా పీడీ యుగంధర్ కుమార్,ఆర్ అండ్ బి ఎస్ ఈ ఆర్ శ్రీనివాసమూర్తి, తహశీల్దార్ ఫ ణీంద్రబాబు, సి ఆర్ డి ఎ, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

దేవాదాయ భూముల కౌలు రైతులకు సిసిఆర్సి కార్డులివ్వాలి

ప్రజాశక్తి-దుగ్గిరాల

మండలంలోని ఈ మని గ్రామ పరిధిలో దేవాదాయ భూములు కౌలుకు చేసే రైతులకు సిసిఆర్సి కార్డులు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.నాగమల్లేశ్వరరావు కోరారు. శుక్రవారం ఈమని లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కౌలు రైతులకు రైతు భరోసా ఈ క్రాప్ బుకింగ్, పంట నష్ట పరిహారం, బ్యాంకు రుణాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో బిఅమ్మిరెడ్డి పాల్గొన్నారు.

అధిక ఫీజువసూలు చేస్తే చర్యలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వాహనాలతనిఖీలో భాగంగా పొల్యూషన్ సెంటర్ల నిర్వహాకులు వాహనదారుల నుంచి నిర్ధేశించిన మొత్తం కన్నా అధిక ఫీజులు వసూలు చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా రవాణాశాఖ అధికారి ఎం.ఎ.కరీం హెచ్చరించారు. ఈవిషయంపై తమకు ఫిర్యాదులు వస్తున్నాయని ఇక మీదట ఎవరైనా అధిక ఫీజులు వసూలు చేస్తే చర్యలు తప్పవన్నారు.

పేదలకు దోమతెరలు పంపిణీ

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఎం.టి.ఎం.సి పరిధిలోని వడ్డేశ్వరం గ్రామం ఇం దిరమ్మ కాలనీ వాసులకు సుమారు 300 మంది పేదలకు శుక్రవారం తెలుగుదేశం సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో తెలుగుదేశం శ్రేణులు దోమలతో ఇబ్బందులు పడుతున్న పేదలకు దోమతెరలను పంపిణీ చేశారు. కాట్రగడ్డ మధు సూదన్ రావు మాట్లాడుతూ తెలుగుదేశం జాతీయ కార్యద´ర్శి నారా లోకేష్ స్ఫూర్తితో పేదలకు దోమ తెరలు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు ఈ పూరి బాబు, టిడిపి గ్రామ ప్రధాన కార్యదర్శి మద్దినేని సుబ్రహ్మణ్యం, కొడవటి వాణి, కామినేని మౌనిక, షేక్ నాగూర్ వలి, కామినేని సాంబశివరావు,తదితరులు పాల్గొన్నారు.

ఒరిజినల్ సర్టిఫికెట్ పోయినది

పల్నాడు జిల్లా, సత్తెనపల్లి పట్టణం, కొమెరపూడి గ్రామము బత్తిన విజయశ్రీ తండ్రి బత్తిన వెంకట్రావు ది.12-07-2023 మా స్వగ్రామమైన కొమెరపూడి నుండి సత్తెనపల్లి ఆటోలో వెళుచుండగా మార్గమధ్యంలో నా యొక్క 10వ తరగతి ఒరిజినల్ సర్టిఫికెట్ ఉన్న కవర్ పోయినది. వెనుతిరిగి వచ్చి ఎంతవెతికిననూ కవర్ దొరకలేదు. **రోల్ నెం:0256616.** కావున ఎవరికైనా దొరికిన యెడల పై అడ్రస్సుకు గానీ, లేక క్రింద తెలిపిన ఫోన్ నెంబర్ గాని తెలియజేయగలరు.
ఫోన్ నెం:9014326409

దస్తావేజులు పోయినవి

నా క్లయింట్ అయిన నాదెండ్ల మండలం, నాదెండ్ల గ్రామ కాపురస్తుడు బూదాల పెద్ద నరసయ్య గారి కుమారుడు బూదాల చిన్నా ఇస్రాయేలు అను వారు ఇచ్చిన సమాచారం మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్ తండ్రి గారు అయిన బూదాల పెద్ద నరసయ్య గారి పేరిట చిలకలూరిపేట సబ్ రిజిస్ట్రారు ఆఫీసు నందు దస్తావేజు నెం. 1315/1984 గా రిజిష్టరు కాబడిన దస్తావేజు ది.17-7-2023వ తేదీన నా క్లయింట్ అతని ఇంటి వద్ద నుండి నాదెండ్ల సెంటర్‌కు జిరాక్స్ నిమిత్తం వెళ్ళిన సమయంలో పోయినవి. ఎవరికైనా దొరికిన యెడల నాకుగానీ, నా క్లయింట్ సెల్ నెం. 7893543461, 6309607281 లకు తెలియజేయగలరు.

ఇట్లు
దాసరి చిట్టిబాబు, అడ్వకేట్,
చిలకలూరిపేట. సెల్ : 99080 61232

మిర్చి నిల్వలు

	బ్యాగులు
మిర్చి దిగుమతి	: 23,914
మిర్చి ఎగుమతి	: 25,762
మిర్చి నిల్వ	: 8,354

మిర్చి ధరలు

	రూపాయలలో
334	9,000 - 24,000
నెం.5	16,300 - 21,500
273	15,500 - 17,000
341	11,000 - 21,000
	నాన్ ఎసి
తేజ	9,500 - 24,500
బడిగి	11,000 - 26,000
దేవనూరు డీలక్స్	13,000 - 16,000
తాలుకాయలు	5,000 -14,500
	ఎసి
334	12,500 - 21,200
నెం.5	13,000 - 23,500
273	22,400 - 22,400
341	15,500 - 21,500
4884	19,500 - 19,500
తేజ	14,200 - 24,000
బడిగి	11,500 - 25,000
దేవనూరు డీలక్స్	17,000 - 20,000
తాలుకాయలు	7,000 -13,000

పోరాటం ఆపే ప్రసక్తే లేదు - మహిళా రైతుల ఆగ్రహం

- రైతు యాత్ర టు సీఎం కార్యక్రమానికి సన్నాహాలు
- గుంటూరు ఛానల్ పొడిగింపు పనులకు నిధులు సాధించే పోరాటం

మాట్లాడుతున్న డాక్టర్ రాజమోహనరావు

ప్రజాశక్తి-పెదనందిపాడు రూరల్

గుంటూరు ఛానల్ పర్చూరుకు పొడిగింపు పై నల్లమడ రైతు సంఘం ఆధ్వర్యంలో కార్యదర్శి వై.అంకమ్మ చౌదరి అధ్యక్షతన శుక్రవారం సాయంత్రం పెద నందిపాడులో ఏర్పాటు చేసిన కార్యాచరణ సమావేశంలో పలువురు మహిళా రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. యాభై వేల ఎకరాలకు సాగునీరు, 50 గ్రామాలకు తాగునీరు అందించే గుంటూరు ఛానల్ పర్చూరువరకు పొడిగింపు పనులు ప్రారంభించేందుకు రైతులు వద్ద సేకరించిన భూములకు నష్టపరిహారం చెల్లించే కార్య్ర కమంలో భాగంగా ప్రథమంగా కేవలం రూ.100 కోట్లు నిధులు కేటాయించాలని కోరుతూ 20 రోజుల నుండి గుంటూరు కలెక్టరేట్ వద్ద శాంతియుతంగా దీక్షలు చేస్తున్న రైతాంగాన్ని 700 మంది పైగా పోలీసులను కేటాయించి భగ్నం చేయించినంతమాత్రాన పోరాటం ఆపే ప్రసక్తే లేదని అన్నారు. నల్లమడ రైతు సంఘ అధ్యక్షులు డాక్టర్ కొల్లా రాజమోహనరావు మాట్లాడుతూ అనేక అబివృద్ధి కార్యక్రమాలకు బటన్ నొక్కి డబ్బులు పంపిణీ చేస్తున్న ముఖ్యమంత్రి కి 50 గ్రా మా ల ప్రజలకు తాగునీరు 50 వేల ఎకరాలకు సాగునీరు అందించే గుంటూరు ఛానల్ పొడిగింపు పనులకు నిధులు కేటాయించి ప్రజలు రైతుల వెతలు తీర్చేందుకు మనసు రాలేదా అని ప్రశ్నించారు బండి నాగేశ్వరావు మాట్లాడుతూ నిధులు మంజూరు విషయంలో జగమొండి జగన్ అని, మొండివాడు రాజు కన్నా బలవంతుడు అన్న చందాన ఉందన్నారు పోరాటంలో వెనకడిగేసే ప్రసక్తే లేదన్నారు మన్నవ హరిప్రసాద్ మాట్లాడుతూ నిరసన ఉద్యమంలో మహిళ పాత్ర అమోఘమన్నారు సమావేశంలో ముద్దన రాఘవయ్య, ఈదర భ్రమరాంబ. కొల్లా నిర్మల. ముచ్వా పెద్దన్న .నర్రా బాలకృష్ణ, అడ్డగడ వెంకటేశ్వర్లు, పోపూరి లక్ష్మీనారాయణ, విశ్రాంత ప్రొఫెసర్ విజయ్ కుమార్, బాషా తదితరులు మాటాడారు. పోరాటం అంచలవారీగా ఉధృతం చేస్తేనే విజయం లభిస్తుందని అన్నారు. రైతు సంఘ నాయకులు జాప్యం చేయకుండా వెంటనే అన్ని గ్రామాల్లో పర్యటించి రైతులను చైతన్యపరిచి సుమారు రెండువేల మంది పైగా రైతులతో.. 'రైతు యాత్ర టు సీఎం' అనే కార్యక్రమాన్ని నిర్వహించాలని సమావేశం తీర్మానించింది. చివరగా సమావేశంలో రైతు సంఘ నాయకులు కొల్లా వీరప్రసాద్, రావి శివరామకష్ణయ్య. పోపూరి నాగేశ్వరరావులు గుంటూరు ఛానల్ పొడిగింపు పనులకు నిధులు సాధించే పోరాటంలో భాగంగా తాము ఆమరణ నిరాహార దీక్ష చేసేందుకు సిద్ధంగా ఉన్నామని పలు గ్రామాల నుంచి విచ్చేసిన రైతు సంఘాల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు.

నోటీసు
మహారాజశ్రీ గుంటూరు 2వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
యం.వి.ఒ.పి.నెం.664/2021

కావూరి వీరభద్రరావు వగైరాలు ...పిటీషనర్లు
ఎదిరి
కె.మస్తాన్ వగైరాలు ...రెస్పాండెంట్స్
టు,
1వ రెస్పాండెంటు:
కె.మస్తాన్, S/o జక్రయ్య, R/o బుడంపాడు గ్రామం, గుంటూరు రూరల్ మండలం, గుంటూరు జిల్లా-522017
(టిప్పర్ లారీ డ్రైవరు. AP 07 TM 4477)

ఈ నెంబరు పిటీషనులో 1వ పిటీషనరు యొక్క భార్య మరణించినందున నష్టపరిహారము కోరుచూ పిటీషనర్లు ఈ నెంబరు ఒ.పి. ని దాఖలు చేసినారు. సదరు పిటీషనులో 1వ రెస్పాండెంటు అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్త పత్రిక ద్వారా మీకు తెలియజేయమని ది.04-08-2023 వ తేదీకి వాయిదా వేసి యున్నారు. కావున ఈ రోజు ఉదయం 10-30 గంటలకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
వాయిదా:04-08-2023

కె.రామకృష్ణారెడ్డి,
పిటీషనర్లు తరుపు న్యాయవాది,
గుంటూరు.

దావా సమన్లు
IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE::PIDUGURALLA
O.S.No.222/2019

Between
Smt.Tadepineni Raghavamma, Rep., by her SPA. Holder, Smt. Vunnam Lakshmi ...Plaintiff
and
Smt.Vunnam Sambrajyam & 6 others ...Defendants

TO
(D-3) Smt.Sajja Nagendram, D/o.Late Koteswaramma, W/o.Mallela Ravi,
(D-4) Smt. Sajja Susmitha, D/o.Late Koteswaramma, W/o.Nani,
D-3&D-4 are C/o. Mallela Koteswara Rao, Rompicherla Village, Karampudi Mandal, Palnadu District.
(D-6) Vunnam Parameswara Rao, S/o.Atchaiah, R/o.Janapadu Village, Piduguralla Mandal, Guntur District.

పై నెంబరు దావాలో ప్రతివాదులు అయిన మీకు శ్రీకోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు సమన్లు ద్వారా పేపరు ప్రకటనకు ఆర్డరు వేస్తూ, మీ యొక్క హాజరు నిమిత్తం ది.11-08-2023వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజున ఉదయం గం॥10-30ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కానీ వకీలు గారి ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షముగా తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపరచడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)

వాయిదా తేదీ:11-08-2023

ఇట్లు
బి.రమేష్,
వై.ఏడుకొండలు,
వాది తరపు న్యాయవాదులు,
Cell No:90008 40043

అర్ధాకలితో మున్సిపల్ కార్మికుల పని

- సమస్యలను పరిష్కరించకుంటే సమ్మె
- ముగిసిన రిలేదీక్షలు
- పలు సంఘాల మద్దతు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

తమ సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ కార్మికులు రెండ్రోజులుగా చేస్తున్న దీక్షలు శుక్రవారం ముగిశాయి. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో రెండో రోజు దీక్షలను సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గుంటూరు విజయ్‌కుమార్ ప్రారంభించి దీక్షా పరులకు పూలమాలలేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కాంట్రాక్టర్స్ కార్మికులందర్నీ రెగ్యులర్ చేస్తామని జగన్‌మోహన్‌రెడ్డి హామీనిచ్చి నాలుగేళ్లు దాటినా నెరవేర్చలేదన్నారు. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి పనిచేసిన కార్మికుల పట్ల ఇంతటి నిర్లక్ష్యం సరికాదన్నారు. పిఎఫ్, ఇఎస్ఐ అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సహాయ కార్యదర్శి సిలార్ మసూద్ మాట్లాడుతూ నిత్యావసర సరుకులు ధరలు పెరిగిన నేపథ్యంలో కుటుంబ పోషణకు జీతం ఏ మాత్రమూ చాలడం లేదన్నారు. కార్మికులు అర్ధాకలితో పని చేస్తున్నారని, వారి జీవితానికి, ఉద్యోగానికి భద్రత లేదని ఆవేదన వెలిబుచ్చారు. సాయంత్రం దీక్షలను రైతుసంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు, శ్రామిక మహిళా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డి.శివకుమారి నిమ్మరసం ఇచ్చి విరమింపజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎ.సాల్మన్, నాయకులు టి.మల్లయ్య, డి.యోహన్, నవీన్, విజయలక్ష్మి, కృపారావు, ఇజ్రాయిల్, పి.జాన్, షేక్ ఖాదర్, సామ్రాజ్యం, మర్తమ్మ , లుదియమ్మ, కవిత, జె.పాపారావు, నరసింహారావు, రవికుమార్ పాల్గొన్నారు. దీక్షలకు జై భీమ్ భారత్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జి.జాన్‌పాల్, పిడిఎం జిల్లా అధ్యక్షులు మస్తాన్‌వలి, ఎన్.రామారావు అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.మల్లేశ్వరి, సిఐటియు జిల్లా అధ్యక్షులు హనుమంతురెడ్డి సంఘీభావం తెలిపారు.

ప్రజాశక్తి-పిడుగురాళ్ల :మున్సిపల్ కార్మికుల దీక్షలను సిఐటియు మండల కార్యదర్శి తెలకపల్లి శ్రీనివాసరావు నిమ్మరసం ఇచ్చి విరమింపజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పారిశుధ్య కార్మికులను ఆప్కాస్ అనే సంస్థలో చేర్చడం వల్ల మున్సిపల్ కార్మికులు సంక్షేమ పథకాలేమీ వర్తించడం లేదని చెప్పారు. పెండింగ్‌లో ఉన్న సబ్బులు, నూనెలు, యూనిఫామ్, చెప్పులు ఇవ్వాలన్నారు. ఈ సమస్యలపై 27న మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని, వచ్చేనెల 7న కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తామని, వీటికి కార్మికులంతా తరలిరావాలని పిలుపునిచ్చారు. దీక్షలో కార్మికులు సీతారామయ్య, ఎం.ప్రతాప్, శ్యాంకోటి, డి,చిన్న వెంకటేశ్వర్లు, కె.కొండలు, ఎ.ఆంజనేయులు, పి.సురేంద్ర, కె.సురేష్, ఎం.రాజేష్, యు.రామారావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - దాచేపల్లి :స్థానిక లైబ్రేరీ సెంటర్‌లో నగర పంచాయతీ పారిశుధ్యకార్మికులు దీఓలు చేపట్టగా పలువురు మాట్లాడుతూ కాంట్రాక్ట్ పేరుతో తమ శ్రమను ఏళ్ల తరబడి దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు. తమను పర్మినెంట్ చేస్తామని ఇచ్చిన హామీని విస్మరించి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి మోసం చేశారని ఆవేదనకు గురయ్యారు. తమ డిమాండ్లను అంగీకరించకుంటే సమ్మెకు పూనుకుంటామన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్మికులు ఆంజనేయరాజు, వెంకటేష్, శివరామకృష్ణ, శాంసన్, సైదులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మాచర్ల: మున్సిపల్ కార్మికులు దీక్ష చేశారు. తమకు సిఎం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. నాయకులు కె.రమణ, అనసూయ, కార్మికులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సత్తెనపల్లి:మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ముఖ్యమంత్రి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ ఆంజనేయ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెండవ రోజు రిలే దీక్షలను పూలదండలు వేసి ప్రారంభించారు. ముగింపు కార్యక్రమంలో నాయకులకు నిమ్మరసం ఇచ్చి దీక్షలు విరమింప చేశారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు రొంపిచర్ల పురుషోత్తం, మామిడి జగన్నాధ రావు, చింతకుంట్ల పెద్ద వెంకయ్య, మున్సిపల్ వర్కర్స్ పాల్గొన్నారు.

నరసరావుపేటలో దీక్షలను ప్రారంభిస్తున్న విజయ్‌కుమార్

పిడుగురాళ్ల

దాచేపల్లి

మాచర్ల

సత్తెనపల్లిలో

ముగిసిన వీఆర్ఏల రిలే దీక్షలు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

తమ సమస్యల పరిష్కారం కోసం విఆర్ఏలు రొంపిచర్ల తహశీల్దార్ కార్యాలయం ఎదుట రెండ్రోజులుగా చేస్తున్న దీక్షలు శుక్రవారం ముగిశాయి. గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షుడు షేక్ బందగీ సాహెబ్ మాట్లాడుతూ విఆర్ఎలకు వెంటనే పే స్కేల్ అమలు చేయాలని, అర్హులైన వారినివిఆర్ఓలుగా ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నామినీలుగా పనిచేస్తున్న వారిని విఆర్ఎలుగా గుర్తించాలన్నారు. వీటిపై ప్రభుత్వం స్పందించకుంటే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిఐటియు మండల కార్యదర్శి ఎస్.వెంకటేశ్వరరాజు మాట్లాడుతూ వచ్చే నెల 8న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే రిలే దీక్షలు, 25న జరిగే చలో విజయవాడలో విఆర్ఎలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. దీక్షల్లో సంఘం మండల అధ్యక్షులు నాగేశ్వరరావు, నాయకులు సిలార్, పురుషోత్తం, సైదా పాల్గొన్నారు.

ప్రజాశక్తి - చిలకలూరిపేట

స్థానిక తహశీల్ధార్ కార్యాలయం ఎదుట దీక్షలకు పలు రాజకీయ పార్టీలు, సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. సిఐటియు మండల కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డిఎ రికవరీని నిలిపేయాలని, డిఎతో కూడిన జీతం ఇవ్వాలని కోరారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ ఎం.రవికుమార్‌కు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎం.రాధాకృష్ణ. జనసేన నాయకులు రాజా రమేష్, బిఎస్‌పి నాయకులు కోటి, విసికె నాయకులు ముత్తయ్య, ఇతర నాయకులు సుభాని, ఎం.విల్సన్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - అమరావతి

స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద విఆర్ఎలు నిరసన చేపట్టారు. సంఘం మండల అధ్యక్షులు పి.కోటేశ్వరావు మాట్లాడుతూ తమకు అనేక హామీలను ఇచ్చిన జగన్ ఇప్పుడు వాటిని విస్మరించారని అన్నారు. పే స్కేల్ అమలు చేయాలని, అర్హతున్న వారిని విఆర్ఓలుగా ప్రమోషన్ ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో భూషయ్య షేక్ కరిముల్లా, కె.రాజు, సువార్త, గణేష్, పరమేశ్వరరావు, ఖాదర్ బి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మాచర్ల

తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో చేపట్టిన దీక్షలు ముగిశాయి. సంఘం జిల్లా నాయకులు రాజు మాట్లాడారు. శ్రీనివాసరావు, టి.రామారావు పాల్గొన్నారు

రొంపిచర్ల

చిలకలూరిపేట

మాచర్ల

అమరావతి

శ్మశాన వాటికకు మరమ్మతులు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

మండల కేంద్రం రొంపిచర్ల బోసుబొమ్మ సెంటర్లోని శ్మశాన వాటిక స్థలానికి శుక్రవారం మరమ్మతులు చేపట్టారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు ఈ పనులు చేపట్టినట్లు గ్రామ పెద్దలు తెలిపారు. ట్రాక్టర్లతో మట్టి తోలించి చదును చేయించగా పనులను సర్పంచ్ కొమ్ము నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ పడాల చక్రారెడ్డి పరిశీలించారు. మాజీ సర్పంచ్ పోతుమంచి అంజంరాజు, బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ ఉపాధ్యక్షులు సరికొండ తిమ్మరాజు పాల్గొన్నారు.

మెగా చెక్కును అందిస్తున్న జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్

పల్నాడులో 422 రూ.101.20 కోట్ల నేతన్ననేస్తం

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

నేతన్న నేస్తం 5వ విడత జమను ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం తిరుపతి జిల్లా వి.కోట నుండి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పల్నాడు కలెక్టరేట్ నుండి కలెక్టర్ ఎల్.శివశంకర్ వర్చువల్‌గా హాజరయ్యారు. జిల్లాలో 422 మందికి రూ.101.28 కోట్లు మంజూరవగా లబ్ధిదార్లకు మెగా చెక్కును కలెక్టర్ అందించారు. వినుకొండ నియోజకవర్గ పరిధిలో 36 మందికి గాను రూ.8.64 లక్షలు, నరసరావుపేట నియోజకవర్గంలో ముగ్గురికి రూ.72 వేలు, గురజాల నియోజకవర్గంలో 9 మందికి రూ.2.16 లక్షలు, సత్తెనపల్లి నియోజకవర్గంలో 9 మందికి రూ.2.16 లక్షలు, పెదకూరపాడు నియోజకవర్గంలో 13 మందికి రూ.3.12 లక్షలు చిలకలూరిపేట నియోజకవర్గంలో 295 మందికి రూ.70.80 లక్షలు, మాచర్ల నియోజకవర్గంలో 57 మందికి రూ.13.68 లక్షలు మంజూరైనట్లు కలెక్టర్ వివరించారు.

లంక పొలాల వద్దకు పడవపై జెసి

ప్రజాశక్తి - అమరావతి

లంక భూములను సాగు చేసుకుంటున్న అర్హులైన పేదలకు వాటిని ఐదేళ్లపాటు లీజుకు ఇస్తామని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్ చెప్పారు. ఈ మేరకు మండలంలోని వైకుంఠపురం లంక పొలాలను జెసి శుక్రవారం పరిశీలించారు. గ్రామానికి వచ్చిన ఆయన కృష్ణానదిలో పడవపై కిలోమీటరు పాటు ప్రయాణించి పొలాల వద్దకు చేరుకున్నారు. పొలాల పరిశీలన సందర్భంగా జెసి మాట్లాడుతూ లీజు పట్టాలు పొందిన వారికి రైతు భరోసా, పంట నష్ట పరిహారం, పంట రుణాలు దక్కుతాయని చెప్పారు. గ్రామంలో భూ రీసర్వే పూర్తి చేసుకున్న రైతులందరికీ పట్టాదారు పాస్‌పుస్తకాలు అందిస్తామన్నారు. జెసి వెంట ఆర్‌డిఒ రాజకుమారి, తహశీల్దార్ విజయశ్రీ, మండల సర్వేయర్ ప్రవీణ్ పాల్గొన్నారు.

వైద్యులు, సిబ్బందితో నీతి ఆయోగ్ బృందం

సిహెచ్‌సిని సందర్శించిన నీతి ఆయోగ్ బృందం

ప్రజాశక్తి - అమరావతి

అమరావతిలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సిహెచ్‌సి)ను నీతి అయోగ్ బృందం శుక్రవారం సందర్శించింది. ఇక్కడ అందున్న వైద్య సేవలపై వివరాలడిగారు. రోగులతో మాట్లాడారు. సేవలు బాగా అందుతున్నాయని బృందానికి రోగులు చెప్పారు. హాస్పిటల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నాయని, రోగులకు అసౌకర్యం కలగకుండా చూస్తున్నారని చెప్పారు. బృ:దంలో డాక్టర్ అనిత కుమారి, డాక్టర్ సబిత దాస్, డాక్టర్ నాగ పద్మజ, ఎస్‌ఒ నీలకంఠం ఉన్నారు. కార్యక్రమంలో సిహెచ్‌సి సూపరింటండెంట్ డాక్టర్ చందులాల్ నాయక్, డాక్టర్ కల్యాణ్ డాక్టర్ మహేశ్వరి, డాక్టర్ హరిబాబు, డాక్టర్ రమ్య, డాక్టర్ జ్ఞానేశ్వరి, హెచ్‌డిఎస్ శేషు, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

పర్మినెంట్ చేయకుంటే సమ్మె

వర్షంలోనూ కొనసాగిన మున్సిపల్ కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి-గుంటూరు :మున్సిపల్ కార్మికుల్ని పర్మినెంట్, ఇతర సమస్యలు పరిష్కరించకుంటే రాష్ట్ర వ్యాప్త సమ్మె చేస్తామని ది గుంటూరు జిల్లా మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు హెచ్చరించారు. మున్సిపల్ ఇంజినీరింగ్, పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరుతూ ది గుంటూరు జిల్లా మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) ఆధ్వర్యంలో గుంటూరు నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట చేపట్టిన రెండ్రోజుల రిలే దీక్షలు శుక్రవారం ముగిశాయి. వర్షంలోనూ కార్మికులు దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలను సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి కట్లకగుంట శ్రీనివాసరావు, సిఐటియు నగర కార్యదర్శివర్గ సభ్యులు కె.నళినీకాంత్, గుంటూరు నగర ఆటో డ్రైవర్స్ యూనియన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శి గండికోట శంకరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామని ఇచ్చిన హామీ నాలుగేళ్ల నుండి నెరవేర్చలేదన్నారు. ఇంజినీరింగ్ విభాగం కన్వీనర్ పూనేపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ గతేడాది సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలు కూడా ఇప్పటివరకు అమలు చేయలేదని విమర్శించారు. మున్సిపాలిటీలలో చెత్త తరలించే వాహనాల డ్రైవర్లు, క్లీనర్లకు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కార్మికులకు హెల్త్ అలవెన్స్ అమలు చేస్తామని హామీ ఇచ్చినా అమలు చేయలేదన్నారు. ఇంజనీరింగ్ కార్మికులకు సంక్షేమ పథకాలు వర్తింపు హామీ అటకెక్కిందన్నారు. ఈ దీక్షల్లో పాశం పూర్ణచంద్రరావు, ప్రభుదాసు, జి.శ్రీనివాసరావు, శ్రీబాలప్రసాద్, కె.మరియదాసు, కాళంగి భాగ్యరాజు, లలిత కుమారి, వెంకటేశ్వర్లు, ఏటుకూరి స్వామిదాసు, హేమంత్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తాడేపల్లి :** తమ డిమాండ్ల సాధన కోసం మున్సిపల్ కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ కార్మికులు రెండో రోజు దీక్షను కొనసాగించారు. దీక్షలో సిఐటియు నాయకులు వేముల దుర్గారావు, బూరుగ వెంకటేశ్వర్లు, కొట్టె కరుణాకరరావు, జి.కొండయ్య, వై.రాంబాబు, డి.బాల, కె.వెంగమ్మ, జి.మరియమ్మ, కె.అనూష, కె.సీమోన్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజావక్తి-తెనాలి:** స్థానిక పురపాలక సంఘ కార్యాలయం ఎదుట చేపట్టిన దీక్షను రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివసాంబిరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో సిఐటియూ నాయకులు కె.బాబుప్రసాద్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు షేక్ హుస్సేన్‌వలి, ప్రధాన కార్యదర్శి మంగళగిరి వెంకటేశ్వర్లు, ఎన్.రాజ్యలక్ష్మి, ఆర్.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - మంగళగిరి:** మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిఐటియు నాయకులు జెవి రాఘవులు అన్నారు. శుక్రవారం మంగళగిరిలో కార్పొరేషన్ కార్యాలయం వద్ద ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు జరిగే మున్సిపల్ కార్మికుల రిలే నిరాహార దీక్షలను ప్రారంభించి మాట్లాడారు. దీక్షలో యూనియన్ నాయకులు పి పూర్ణ, వై శివ నాగేశ్వరరావు, డి అంజమ్మ, ఎస్ అంజిబాబు, కే సునీత, పి మేరీ, జి నాంచారమ్మ, వై వెంకట్ రమణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాలకృష్ణ, సిఐటియు పట్టణ కార్యదర్శి వై కమలాకర్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి - పొన్నూరు రూరల్ :** పొన్నూరు మున్సిపల్ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ వర్కర్లు నిరసన కార్యక్రమం చేపట్టారు.దీక్షలను ప్రారంభించి సిఐటియు జిల్లా అధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ దీక్షలను ప్రారంభించి ప్రసంగించారు. మున్సిపల్ కార్మికులు గత మూడు నెలలుగా హెల్త్ అలవెన్సులు పాత హెల్త్ అలవెన్సులు ఆరు నెలల బకాయిల ను వెంటనే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. దీక్షలకు జనసేన పార్టీ మద్దతు తెలిపారు.

గుంటూరులో దీక్షలు

మంగళగిరిలో మాట్లాడుతున్న జెవి రాఘవులు

తాడేపల్లిలో

తెనాలిలో దీక్షలు ప్రారంభిస్తున్న ములకా శివసాంబిరెడ్డి

పొన్నూరులో దీక్షలను ప్రారంభిస్తున్న దండా లక్ష్మీనారాయణ

నిరసన తెలుపుతున్న ఆర్టీసి ఉద్యోగులు

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి-గుంటూరు

ఆర్టీసీ ఉద్యోగులకు అమలులో ఉన్న 1/2019 సర్క్యులర్‌ను సక్రమంగా అమలు చేయాలని, గత18 నెలలుగా పెండింగ్‌లో ఉన్న అప్పీల్స్ సత్వరమే పరిష్కరించాలని ఆర్టీసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి యం.హరిప్రసాద్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక యన్టీఆర్ బస్ స్టాండ్‌లో ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. హరిప్రసాద్ మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో యాజమాన్యం, ప్రభుత్వానికి ఏమాత్రం శ్రద్ధ లేదన్నారు. నెలలో పరిష్కారం కావలసిన అప్పీల్స్ 18 నెలలైనా పరిష్కారం చేయకపోవడం శోచనీయమన్నారు. 1/2019 సర్క్యులర్‌ను అనధికారికంగా రద్దు చేసి, ఇష్టారాజ్యంగా సిబ్బందిపై కేసులు నమోదు చేయడం, పనిష్మెంట్ ఇవ్వడం చేస్తున్నారని, ఇది ఆమోదనీయం కాదన్నారు. క్యాడర్ స్ట్రెంత్ పేరుతో ఏకపక్షంగా ఇచ్చిన బదిలీలు ఆపాలని, వారు పనిచేస్తున్న డిపోలోనే వారికి అన్ని అలవెన్సులు, సేవలు అందేలా చూడాలని అన్నారు. 2011 సిబ్బంది నామ్స్ ప్రకారం ఉద్యోగుల సంఖ్య నిర్ధారించి ప్రభుత్వ అనుమతి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వర్క్‌షాపుల్లో పని ఔట్ సోర్సింగ్ పద్ధతి ఆపాలని, ప్రైవేటీకరణ విధానాలు ఆపాలని, సిబ్బంది నియామకాలు చేపట్టాలని, కొత్త బస్సులు ఆర్టీసీ ద్వారా కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల పెండింగ్ డబ్బులు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ ఉద్యోగుల అరియర్స్ చెల్లింపులు సకాలంలో ట్రెజరీ లో పెండింగ్ లేకుండా పరిష్కారం అయ్యే విధంగా చూడాలని కోరారు. ప్రభుత్వం, యాజమాన్యం సత్వర పరిష్కారం కొరకు చర్యలు తీసుకోకుంటే ఆర్టీసీ ఉద్యోగులు దీర్ఘకాలిక ఐక్య ఉద్యమానికి సిద్ధం అవుతారని హెచ్చరించారు. ఆర్టీసి ఉద్యోగులకు పాత పింఛను అమలుచేయాలని 12 పీఆర్సీ సత్వరమే అమలు చేయాలని, గతంలో జరిగిన నష్టాన్ని సరిచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా నాయకులు జి.రామకృష్ణ, యం.వి.యస్.రామకృష్ణ, వి.మధుసూదనరావు, వి.వెంకటరెడ్డి పాల్గొన్నారు.

వాలంటీర్ల వ్యవస్థపై విమర్శలు తగవు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వాలంటీర్ల వ్యవస్థ అవినీతికి తావు లేని సేవలు అందిస్తుందని రాజ్యసభ మాజీ సభ్యులు యలమంచిలి శివాజీ అన్నారు. సి.ఆర్. మీడియా అకాడమి ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు శుక్రవారం గుంటూరులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇరువురు పలు అంశాలపై ముచ్చటించుకున్నారు. ప్రజలకు క్షేత్రస్థాయిలో సేవలందిస్తున్న వాలంటీర్ల వ్యవస్థపై విమర్శలు తగవన్నారు. 2 లక్షల మందికి ఈ వ్యవస్థ ద్వారా ఉద్యోగాలు కల్పించడం మంచి పరిణామం అని ఆయన అన్నారు. కృష్ణాజిల్లాలో తమ స్వగ్రామం కనుమూరులో తమ తండ్రి జ్ఞాపకార్థం గ్రామ సచివాలయ భవనం నిర్మించామని శివాజీ తెలిపారు. పులిచింతల ప్రాజెక్టు నిర్మించిన ఘనత వై. ఎస్. రాజశేఖర రెడ్డికే చెందుతుందని పేర్కొన్నారు. బందరు పోర్టు నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నట్టు తమ దృష్టికి వచ్చినట్లు ఆయన తెలిపారు. అంతకు ముందు యలమంచిలి శివాజీని మీడియా అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు దుశ్శాలువాతో సత్కరించారు. ఛైర్మన్ వెంట ఒ.ఎస్.డి శ్రీనివాస జీవన్, కంటెంట్ ఎడిటర్ కలమండ శరత్ బాబు లు ఉన్నారు.

లక్ష్మీపురం ప్రధాన రహదారికి శంకుస్థాపన

ప్రజాశక్తి-గుంటూరు :స్థానిక లక్ష్మీపురం మదర్ థెరిస్సా విగ్రహం నుండి కుందుల రోడ్డు జంక్షన్ వరకూ రూ.1.50 కోట్లతో బిటి రోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం నగర మేయర్ కావటి శివనాగ మనోహర్‌నాయుడు, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, ఎమ్మెల్యే మద్దాలి గిరిధర్ కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్ష్మీపురం ప్రధాన రహదారి నగరంలో ఎంతో కీలకమైన రహదారి అని చెప్పారు. నిత్యం వేలాది మంది ప్రజలు ఈ రోడ్డును ఉపయోగిస్తున్నారన్నారు. కాంట్రాక్టు సంస్థ వారు టెండర్ నిబంధనల ప్రకారం నిర్దేశిత సమయానికి పనులు పూర్తి చేయాలని, అధికారులు కూడా అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తూ ఉండాలని తెలియచేశారు. విలీన గ్రామాల్లో కూడా అభివృద్ధి పనులు ప్రజావసరాల దృష్ట్యా నిర్వహిస్తున్నామని తెలియచేశారు. నగరంలోని 57 డివిజన్లలో పార్టీలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. గుంటూరులో ఇప్పటికే రూ.200 కోట్లతో అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఈచంపాటి వెంకటకృష్ణ, గోపి శ్రీనివాస్, జిఎంసి ఇఇ సుందర రామిరెడ్డి, డి.ఈ.ఈ రఫిక్ పాల్గొన్నారు.

రెండో రోజుకు విఆర్ఎల ధర్నా

ప్రజాశక్తి-తాడేపల్లి

పెండింగ్‌లో ఉన్న తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని తాడేపల్లి మండల విఆర్ఎలు చేస్తున్న ధర్నా శుక్రవారం నాటికి రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విఆర్ఎలకు ఇచ్చే పేస్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అర్హత ఉన్న వారిని విఆర్ఒలుగా ప్రమోషన్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వేముల దుర్గారావు, విఆర్ఎలు హనుమంతరావు, నాగేశ్వరరావు, సాంబశివరావు, ఎం.బాబూరావు, ఎస్.వెంకట్రావు, ఎం.రామారావు తదితరులు పాల్గొన్నారు.

వర్షాలకు అప్రమత్తంగా ఉండాలి : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ప్రజలకు ఇబ్బందులు లేకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశించారు. శుక్రవారం నగర కమిషనర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులకు వర్షాల వలన ప్రజలకు ఇబ్బందులు లేకుండా తీసుకోవల్సిన చర్యలపై తగు ఆదేశాలు జారీ చేశారు. వాతావరణ శాఖ సూచనల మేరకు మరో రెండ్రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజారోగ్య, ఇంజినీరింగ్ అధికారులు సంబందిత సచివాలయం కార్యదర్శులతో తమకు కేటాయించిన ప్రాంతాల్లో పర్యటించి సమస్యలను గుర్తించాలన్నారు. ప్రధానంగా లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైన ప్రాంతాల్లో మోటార్ల ద్వారా బెయిల్ అవుట్ చేయాలని ఆదేశించారు. గాలుల వలన విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడినా తాగునీటి సరఫరాకి ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయంగా పంపింగ్ కేంద్రాల్లో జనరేటర్లు అందుబాటులో ఉంచుకోవాలని, సంబందిత ఏ.ఈ., డి.ఈ.ఈ.లు నేరుగా పర్యవేక్షణ చేయాలన్నారు. రోడ్ల మీద ఎక్కడైనా చెట్లు పడితే వాటిని వెంటనే తొలగించడానికి పార్క్ సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని ఏడిహెచ్‌ని ఆదేశించారు. శిథిలావస్థ భవనాలలో నివాసం ఉండే వారికి వర్షాల వలన భవనాలు కూలి ప్రమాదాలు జరుగుతాయని, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియచేయాలని సచివాలయ కార్యదర్శులను ఆదేశించారు. నగర ప్రజలు కూడా స్థానికంగా ఎక్కడైనా సమస్యలు ఎదురైతే నగరపాలక సంస్థ కాల్ సెంటర్ 0863-2345103 నంబర్ కి కాల్ చేయవచ్చని తెలిపారు.

అన్ని స్థానాల్లో ఆమ్ ఆద్మీ పోటీ

డాక్టర్ టి.సేవకుమార్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలో 2024లో జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో రాష్ట్రం లోఉన్న 25 పార్లమెంట్, 175 అసెంబ్లీ నియోజక వర్గాలలో పోటీ చేస్తుందని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ టి. సేవ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో ఓటర్ల జాబితా సవరణ, రాజకీయ పార్టీలు ఎన్నికలకు సన్నిద్ధమవుతున్న నేపథ్యంలో డాక్టర్ టి. సేవకుమార్ ఆ ప్రకటన విడుదల చేస్తూ ఇప్పటికే దాదాపు అన్ని జిల్లాలలో పార్లమెంట్ ,అసెంబ్లీ ఇన్చార్జిలను నియమించడం జరిగిందని , త్వరలో పార్టీని బూత్ స్థాయికి ,ప్రజల్లోకి విసతంగా తీసుకు వెళ్తామన్నారు. ప్రజలతో కలిసిమెలిసి ఉంటూ ,ప్రజాసేవ చేసేవారికి పార్టీలో ప్రాధాన్యత ఉంటుందన్నారు .రాష్ట్రం అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న నేపథ్యంలో ప్రజలు నిస్వార్ధంగా ఆలోచించి ,దేశం ,రాష్ట్రం దశ దిశ మార్చగలిగిన జాతీయ పార్టీ అయిన ఆమ్ ఆద్మీ పార్టీకి సహకారం అందించాలని డాక్టర్ టి. సేవ కుమార్ ఆ ప్రకటనలో కోరారు. త్వరలో ఆప్ మేనిఫెస్టోను విడుదల చేస్తామన్నారు. ఎన్నికల్లో పోటీ చేయడానికి యువత, మహిళలు, స్థానికులు ముందుకు రావాలని డాక్టర్ సేవకుమార్ విజ్ఞప్తి చేశారు. ఆసక్తిగలవారు 98483 91212 నెంబర్ లో సంప్రదించవచ్చునన్నారు.

క్యాంపెయిన్‌ను ప్రారంభిస్తున్న చీఫ్ మేనేజర్, ఇతర అధికారులు, సిబ్బంది

రెప్కో బ్యాంక్‌లో డిపాజిట్ క్యాంపెయిన్

ప్రజాశక్తి-గుంటూరు

భారత ప్రభుత్వ సంస్థ రెప్కో బ్యాంక్ గుంటూరు శాఖలో జులై నెలాఖరు వరకూ నిర్వహిస్తున్న డిపాజిట్ క్యాంపెయిన్ శుక్రవారం ప్రారంభమైంది. ఈ క్యాంపెయిన్‌లో 'రెప్కో 400' అనే నూతన డిపాజిట్ పథకం ద్వారా 400 రోజులకు సాధారణ డిపాజిటర్లకు 7.75 శాత, సీనియర్ సిటిజన్లకు 8.25 శాతం వడ్డీ ఇవ్వటం జరుగుతుందని బ్యాంక్ చీఫ్ మేనేజర్ ఎ.లక్ష్మీబాయ్ తెలిపారు. స్థిరాస్థిపై తనఖా లోన్లు ఇవ్వటం జరుగుతుందన్నారు. కావున వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు 0863-2331775, 9490754934 నంబర్లలో సంప్రదించాలన్నారు.

సమయపాలనతో మెరుగైన సేవలు

ప్రజాశక్తి-ఈపూరు

సచివాలయ సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలు అందించడం ద్వారా మంచి గుర్తింపు పొందవచ్చని నరసరావుపేట డిఎల్‌డిఒ వెంకటరెడ్డి అన్నారు. మండలం లోని కొండ్రముట్ల, కొచ్చర్ల సచి వాలయాలను శుక్రవారం ఆయన సందర్శించారు. ఉద్యో గుల మూమెంట్ రిజిస్టం లను పరిశీలించారు. చలానా నగదు పెండింగ్, జగనన్న సురక్ష కార్యక్రమంలో పరి ష్కారం కానీ దరఖాస్తులపై ఆరా తీశారు. కాపు నేస్తం పథకానికి సంబంధించి ఆన్లైన్లో ఎదురైన సాంకేతిక సమస్యలు పరిష్కారమయ్యేలా సిబ్బందికి తగు సూచనలు చేశారు. లబ్ధిదారులకు కాపు నేస్తం ఐడి నెంబరు ఏర్పాటు విధానం వివరించారు. అర్హత ఉన్న ఏ ఒక్కరు ప్రభుత్వ పథకాలను నష్టపోకూడ దన్నారు. ఎనిమియా ఉన్న వారిని గుర్తించి సచివాలయ సిబ్బంది వారిని మ్యాప్ చేసు కొని మంచి పోషకాహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఎస్ఐ గా బాధ్యతలు స్వీకరించిన బాలకృష్ణ యాదవ్

ప్రజాశక్తి - నకరికల్లు

నకరికల్లు ఎస్ఐ గా ఎ.బాలకృష్ణ యాదవ్ శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ తాను గతంలో నరసరావుపేట సత్తెనపల్లి రూరల్ లో పని చేశానని తెలిపారు. ఇక్కడ పనిచేసిన ఎస్ఐ సురేష్ బదిలీపై యడ్లపాడు వెళ్లారు. సాధారణ బదిలీల్లో భాగంగా నకరికల్లు స్టేషన్ నుండి ఏఎస్ఐ ప్రసాదు, హెడ్ కానిస్టేబుల్, నాయక్, కారంపూడి, కానిస్టేబుల్ సుభాని ఈపూరు వెళ్లినట్లు తెలిపారు.

బాధితులను పరామర్శిస్తున్న టిడిపి నేతలు

బాధితులపై కేసులు దుర్మార్గం

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ పూర్తిగా వైసిపి ప్రభుత్వానికి అనుకూలంగా పనిచేస్తుందని బాధితులపై కేసులు నమోదు చేసి పోలీసు వ్యవస్థను భ్రష్టు పట్టించారని టిడిపి నేతలు ఆరోపించారు. ఇటీవల నరసరావుపేట టిడిపి వైసిపి వర్గీయుల ఘర్షణలో గాయపడ్డ టిడిపి కార్యకర్తలను శుక్రవారం పరామర్శించారు. అనంతరం గుంటూరు రోడ్డులోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నేతలు మాజీ మంత్రులు కొల్లు రవీంద్ర, ప్రత్తిపాటి పుల్లారావు, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, నరసరావుపేట నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడారు. మాజీ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ పల్నాడులో బీసీల పై జరుగుతున్న దాడుల గురించి బిసి మంత్రి విడదల రజిని మాట్లాడలేదని, అన్ని వ్యవస్థలను సీఎం చేతిలో పెట్టుకుని ఒక నియంతలా వ్యవహరిస్తున్నారన్నారు. వైసీపీ వర్గీయుల పై చర్యలు తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తామన్నారు. అనంతరం అరవిందబాబు, పుల్లారావు, వెంకన్న మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు వేల్పుల సింహాద్రి యాదవ్, మానుకొండ శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఓటరు సర్వేను సక్రమంగా నిర్వహించాలి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సమగ్ర ఓటర్ల సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అధి కారు లను ఆదేశించారు. సత్తెనపల్లి పట్టణంలో జరుగుతున్న ఇం టింటి ఓటరు సర్వే ప్రక్రియను శుక్రవారం ఆయన పరి శీలించారు. 40వ పోలింగ్ బూతులో సమగ్ర ఓటర్ల సర్వే ను స్వయంగా పరిశీలించి ఎన్నికల సిబ్బందికి పలు చూచనలు చేశారు. కార్యక్రమంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి బిఎల్‌ఎన్ రాజకుమారి, తహశీల్దార్ సురేష్ పాల్గొన్నారు

సమగ్ర ఓటర్ల సర్వేను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్

రీ సర్వేపై సమీక్ష

ప్రజాశక్తి - పెదకూరపాడు

భూముల రీసర్వేపై జాయింట్ కలెక్టర్ శుక్రవారం మండల తహశీల్దార్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. జేసి మాట్లాడుతూ ఆగస్టు 31వ తేదీ లోపు 13 గ్రామాలు రీ సర్వే పూర్తి చేయాలన్నారు. అందుకు రైతులు కూడా సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జి వసంత బాబు, సత్తనపల్లి ఆర్డీవో రాజకుమారి, ఐ ఎస్ లు పార్థసారథి వెంకటేశ్వరరావులు, డిఐలు విజయకుమార్ ,శివ నాగేశ్వరరావు, తహశీల్దార్ క్షమారాణి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతీ నియోజకవర్గంలో భూ సదస్సులు : వ్యకాస

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

కరపత్రం ఆవిష్కరిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ప్రతి నియోజక వర్గంలో భూ సదస్సులు నిర్వహించి ఆయా ప్రాంతంలో ఉన్న అసైన్మెంట్ భూముల జాబితా బయటకు తీసి ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లి అర్హులైన పేదలకు పం పిణీ చేసేలా పోరాటాలు నిర్వహిస్తామని వ్యకాస పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అనుముల లక్ష్మీశ్వర రెడ్డి అన్నారు. శుక్రవారం కోటప్పకొండ రోడ్డులోని పల్నాడు విజ్ఞాన కేంద్రంలో ఈనెల 27న పరిషత్ కార్యాలయం వద్ద వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో భూ సదస్సు జయప్రదం చేయాలని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా లక్ష్మీశ్వరరెడ్డి మాట్లాడుత రాష్ట్ర ప్రభుత్వం 50 వేల ఎకరాలకు అసైన్మెంట్ పట్టాలు ఇస్తానని ప్రకటించిందని 50 వేల ఎకరాలు అనేది తక్కువ విస్తీర్ణం అని కొద్దిపాటి మరమ్మతులు చేపడితే సాగుకు పనికి వచ్చే భూములు లక్షలాది ఎకరాలు ఉన్నాయన్నారు. భూ పంపిణీ అనేది ఒక విధానంగా చేపట్టాలని అన్నారు. ఇప్పటివరకు అసైన్మెంట్ భూములు సాగు చేసుకుంటున్న రైతులకు కూడా పట్టాలు ఇచ్చి పూర్తిస్థాయిలో హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో గురజాల నియోజకవర్గం లో పేదలకు పంపిణీ చేయడానికి అవకాశం ఉన్న భూముల జాబితా బయటకు తీసి వివరాలను ప్రభుత్వం దష్టికి తీసుకురావడానికి పేదలకు చెందిన భూ సమస్యల పరిష్కారం కోసం కార్మిక సంఘం ఆధ్వర్యంలో భూ సదస్సు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

కార్యక్రమంలో సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ కుమార్, మహిళా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ శివ కుమారి, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి మల్లేశ్వరి, సిఐటియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు హనుమంత్ రెడ్డి, ఎస్ ఆంజనేయ నాయక్, నాయకులు సిలార్ మసూద్ ,పిచ్చారావు బాలకష్ణ, హనుమంతరావు, ఆంజనేయులు, రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పంట నమోదుపై శిక్షణ

ప్రజాశక్తి-బెల్లంకొండ

మండలంలోని నాగిరెడ్డి పాలెంలో శుక్రవారం గ్రామ స్థాయి వ్యవసాయ, రెవెన్యూ సిబ్బందికి ఖరీఫ్ 2023 ఈ పంట నమోదు పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ శాఖాధికారి డి. కృష్ణయ్య మాట్లాడుతూ రెవెన్యూ , వ్యవసాయ శాఖ సమన్వయంతో పనిచేసి పంట నమోదు చేయాలని, సాంకేతికంగా పంట నమోదు చేసే విధానాన్ని తెలియజేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన క్రోసూరు వ్యవ సాయ సహాయ సంచాలకులు వి హనుమంతరావు మాట్లాడుతూ ప్రతీ రైతు పంటను విధిగా నమోదు చేసేలా గ్రామస్థాయి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. అనంతం విత్తన షాపులను తనిఖీ చేసి, నాణ్యత పరీక్షల నిమిత్తం ఉత్తర నమూనాలు సేకరించారు.

నర్సరీల పెంపకంతో రైతులకు ఆర్థికాభివృద్ధి

ప్రజాశక్తి - రెంటచింతల

రైతులు ఉద్యానవన నర్సరీల ద్వారా ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చని గురజాల సహాయ ఉద్యాన వన శాఖ అధికారి మోహన్ అన్నారు. శుక్రవారం రెంటచింతలలోనే పలు నర్సరీలను ఆయన సందర్శించి పలు సూచనలు చేశారు. అనంతరం మోహన్ మాట్లాడుతూ కొత్తగా నర్సరీలను ఏర్పాటు చేసే రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు మిరప నారులో సస్యరక్షణ చర్యలు చేపట్టి, రసం పీల్చు పురుగును నివారించాలని సూచించారు. రెంటచింతలలో 150, గురజాలలో 30, దాచేపల్లిలో 12, కారంపూడి లో 20 ఎకరాల్లో నర్సరీలు ఉన్నట్లు చెప్పారు. ప్రభుత్వపరంగా వీటికి ప్రోత్సాహం ఉంటుందని,2010 నర్సరీల చట్టాలు కనుగుణంగా వ్యవహరించాలని అన్నారు.

విద్యుత్ వినియోగదారుల అదాలత్‌లో 40 సమస్యల పరిష్కారం

ప్రజాశక్తి - మాచర్ల

విద్యుత్ శాఖ సబ్ డివిజన్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన విద్యుత్ వినియోగదారుల అదాలత్,అవగాహన సదస్సులో పెద్ద ఎత్తున వినియోగదారులు పాల్గొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు మొత్తం 40 సమస్యలు రాగా 40 సమస్యలను పరిష్కరించినట్లు విద్యుత్ శాఖ ఇఇ హరిబాబు తెలిపారు ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా విక్టర్ ఇమ్మానుయేల్ చైర్మన్ హాజరయ్యారు.

ఎమ్మెల్యే బొల్లా జైలు ఖాయం

- 175 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా
- సాక్ష్యాధారాలతో నిరూపితమవుతాయి
- జిల్లా టిడిపి అధ్యక్షులు జీవీ ఆంజనేయులు

ప్రజాశక్తి - వినుకొండ

ప్రభుత్వ భూములను కబ్జా చేసిన కేసులో వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు జైలుకు వెళ్లడం ఖాయమని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు అన్నారు. శుక్రవారం టిడిపి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారం అడ్డం పెట్టుకొని ప్రభుత్వ భూము లను ఎమ్మెల్యే కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. వినుకొండ మండలం బ్రాహ్మణపల్లి రెవిన్యూ పరిధిలోని జాలలపాలెం వద్ద 175 ఎకరాల కుంట, చెరువు, అడవి, చాకిరిదారుల మాన్యాలు, ప్రభుత్వ అసైన్డ్ భూములను ఆక్రమించారని ఆరోపించారు. ఆక్రమించిన ప్రభుత్వ భూములను జగనన్న కాలనీ నిమిత్తం ప్రభుత్వానికే అమ్మి కోట్ల రూపాయలు దండుకున్నారని ఆరోపిం చారు. ల్యాండ్ ఎక్విజిషన్‌లో ప్రభుత్వానికి పట్టా భూముల రికార్డులు చూపించారని, భూమి పొజిషన్ మాత్రం ప్రభుత్వ భూములను చూపించారని ఆరోపించారు. వాటిలో ప్రస్తుతం జగనన్న కాలనీ ఇళ్ల స్థలాలు ఉన్నాయని ప్రజాధనాన్ని అప్పనంగా దోచుకుని ప్రజలను మోసం చేశారని విమర్శించారు. వినుకొండ పట్టణ ప్రజలకు ఊరికి ఏడు కిలోమీటర్ల దూరంలో 120 ఎకరాలు భూమి కేటాయించి ప్రభుత్వానికి అమ్మి కోట్లు దిగమింగి పట్టణ, పేద ప్రజలను బ్రహ్మనాయుడు మోసం చేశారని ఆరోపించారు. వినుకొండ పట్టణం మార్కాపురం రోడ్డులో పసుపులేరు బ్రిడ్జి వద్ద ఎమ్మెల్యే కొనుగోలు చేసిన 100 ఎకరాల్లో 62 ఎకరాలు ప్రభుత్వ చుక్కల భూములు ఉన్నాయని, నూజెండ్ల మండలంలో కూడా బినామీ పేర్లతో అక్రమ రిజిస్ట్రేషన్లతో సొంతం చేసుకున్నారని ఆరోపించారు. పేదలకు ప్రభుత్వ భూములను పంచాలని డిమాండ్ చేశారు. ప్రజలను మోసం చేసే బ్రహ్మనాయుడుకి ప్రజా కోర్టులో శిక్ష ఖాయమని అన్నారు.

ప్రభుత్వ భూమి లేదు

- సెంటు భూమున్న తిరిగి ఇస్తా
- జైలు నాకు కాదు జీవీ ఆంజనేయులుకే
- ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కౌంటర్

ప్రజాశక్తి - వినుకొండ

ముల్పూరి ఆగ్రోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ వద్ద నుండి తాను కొనుగోలు చేసిన భూమిలో ప్రభుత్వ భూములు లేవని, ఒక్క సెంటు భూమి ఉన్నట్లు నిరూపించిన తిరిగి ఇచ్చేస్తానని, ప్రతిపక్ష నేత జీవీ ఆంజనేయులు ఆరోపణల్లో వాస్తవాలు లేవని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. స్థానిక వైసిపి కార్యాలయంలో శుక్రవారంజరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాటాడుతూ టిడిపి హయాంలో అప్పటి ఎమ్మెల్యే ఆంజ నేయులు గుమ్మనంపాడు భూములను బినామీ పేర్లపై రెవిన్యూ రికా ర్డులకు ఎక్కించి ఆయన బావమరిది చేత అమ్మి సొమ్ము చేసుకున్నారని ఆరోపించారు. వినుకొండ మండలం కొప్పుకొండ ప్రభుత్వ భూములు కూడా జీవి హయాంలో ఆక్రమణలకు గురయ్యాయని, వాటిపై తాము చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. టిడిపి హయాంలో జరిగిన భూ ఆక్రమణల వివరాలన్నీ సాక్షాధారాలతో నిరూపిస్తామని జైలు శిక్ష తనకు కాదు జీవీ ఆంజనేయులుకే పడుతుందని అన్నారు. గుమ్మనంపాడులో 160 ఎకరాల భూమిని పేదలకు పంచుతున్నామని తెలిపారు. బొడి చిమ్మునువారి పాలెం వద్ద జీవీ ఆంజనేయులు నిర్మించిన గెస్ట్ హౌస్ నిర్మాణం ఎన్ఎస్పీ కాలవపై జరిగిందని, దానిపై సమగ్ర విచారణ చేపట్టి ఆక్రమణ ఉంటే తొలగిస్తామని చెప్పారు. ఇన్నిమెల్లలో నాలుగు ఎకరాల శ్మశానం టిడిపి హయాంలో జీవి ఆంజనేయులు బినామీలు ఆక్ర మించారని ఆరోపించారు. తన భూముల్లో ప్రభుత్వ భూములు ఉన్నట్లు నిరూపితమైతే దేనికైనా తాను సిద్ధమని అన్నారు.

అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చండి

ప్రజాశక్తి - మంగళగిరి

అంగన్వాడీలకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీలను నెర వేర్చాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు గౌరవాధ్యక్షులు వేముల దుర్గారావు అన్నారు. శుక్రవారం మంగళగిరి సిఐటియు కార్యాలయంలో మంగళగిరి ప్రాజెక్టు పరిధిలోని అంగ న్వాడీలు, ఆయాలతో విస్తృత సమావేశం జరిగింది. ఈ సమావేశానికి యూని యన్ నాయకురాలు హేమలత అధ్యక్ష వహించారు. దుర్గారావు తన ప్రసంగాన్ని కొన సాగిస్తూ తెలంగాణ ప్రభుత్వం కంటే ఆంధ్రప్రదేశ్‌లో అంగన్వాడీలకు ఎక్కువ వేతనం ఇస్తానని చెప్పిన హామీని నెరవేర్చాలని అన్నారు. అదేవిధంగా అంగ న్వాడీలకు రిటైర్డ్ బెనిఫిట్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ నెలలో రెండు రోజులు పాటు అంగన్వాడీలు రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్లు వద్ద ధర్నాలు నిర్వహించి నప్పటికీ ప్రభుత్వంలో చలనం రాలేదని విమర్శించారు. రానున్న కాలంలో అంగన్వాడీల సమస్యల పరిష్కారానికి సంఘ టితమై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. వెట్టి చాకిరి చేస్తున్నప్పటికీ అంగన్వాడీలను గుర్తించడంలో వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని విమర్శించారు. సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ ఎస్ చం గయ్య, యూనియన్ నాయకురాలు సుహాసిని, విజయ లక్ష్మి, మేరీ, సిఐటియు పట్టణ కార్యదర్శి వై.కమలాకర్ పాల్గొన్నారు. అనంతరం అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మంగళగిరి పట్టణ, రూరల్ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణ కమిటీకి గౌరవాధ్యక్షు లుగా వై.కమలాకర్, అధ్యక్షురాలుగా సిహెచ్ వినీల, కార్యదర్శిగా కె.హేమలత మరో 11 మందితో కమిటీ ఎన్నికయింది. అదేవిధంగా రూరల్ కమిటీ 9 మందితో ఎన్నికయింది. అధ్యక్షురాలుగా రుక్మిణి, కార్య దర్శిగా వై .కరుణకుమారి ఎన్నికయ్యారు.

సమావేశంలో మాట్లాడుతున్న వేముల దుర్గారావు

అధికారులు అగాధాలు సృష్టిస్తున్నారు

సర్వసభ్య సమావేశంలో టిడిపి ఎంపీటీసీలు

ప్రజాశక్తి - దుగ్గిరాల

రెండు పార్టీల వారి మధ్య ప్రభుత్వ అధికారులు అగాధాలు సృష్టించి పోట్లాడుకునే విధంగా ప్రవర్తిస్తున్నారని తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీలు సర్వసభ్య సమావేశంలో విమర్శించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ దానబోయిన సంతోష రూపవాణి అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో వారు ఆరోపించారు. గత సమావేశంలో ఇదే విషయమై అధికారుల దృష్టికి తీసుకువచ్చినప్పటికీ పునరావృత మవుతున్నాయని, టిడిపి ఫ్లెక్సీలను తొలగిస్తున్నారని వారు విమర్శించారు. ఈ విషయమై ఎంపీడీవో కుసుమ శ్రీదేవి మాట్లాడుతూ ఒక పార్టీ వారి ఫ్లెక్సీలు తొలగించడం సబబు కాదని, అధికారులు తమ పంథా మార్చుకోవాలని కోరారు. రేవేంద్రపాడు సర్పంచ్ పలుకూరి మేరమ్మ మాట్లాడుతూ డ్వాక్రా గ్రూపులకు రుణమాఫీ చేసినప్పుడు యానిమేటర్లు గ్రూపుకు వెయ్యి రూపాయలు చొప్పున వసూలు చేశారని ఆరోపించారు. వివిధ శాఖల అధికారులు తమ తమ శాఖలకు చెందిన అభివద్ధి పనులను గురించి వివరించారు అనంతరం 14 కోట్ల 17 లక్షల 83 వేల రూపాయలతో వివిధ పనులకు సంబంధించిన ఏజెండాను ఆమోదించారు.

గుంటూరు ఛానల్ కట్టను పొక్లెయినర్‌తో తవ్విస్తున్న చిత్రం

డ్రెయినేజీ కాలువ కోసం అర్ధరాత్రి

ఓ ఉద్యోగి నిర్వాకం

ప్రజాశక్తి-తాడేపల్లి

ఓ కోయిల ముందే కూసిందన్నట్లుగా ఓ ప్రభుత్వ ఉద్యోగి నిర్వాకం ఉంది. రాబోయే పదేళ్లలో నిర్మించాలనుకున్న తన ఇంటి కోసం చేసిన పనితో ఓ ప్రభుత్వ ఉద్యోగి అడ్డంగా దొరికి పోయాడు. సచివాలయంలో పని చేసే ఉద్యోగికి గుంటూరు ఛానల్ కట్ట సమీపంలో ఇంటి స్థలం ఉంది. తాను నిర్మించాలనుకున్న ఇంటి కోసం డ్రెయినేజీ పైపులైన్ వేయాలన్న ఆలోచన వచ్చింది. అదే తడువుగా ఆ డ్రెయినేజీని గుంటూరు ఛానల్‌లో కలపడానికి వీలుగా గురువారం అర్ధరాత్రి పొక్లెయినర్ పెట్టి ఛానల్ కట్ట తవ్వకాలు ప్రారంభించాడు. అర్ధరాత్రి సమయంలో పొక్లెయినర్ శబ్దాలకు లేచిన జనం ఈ మేరకు తాడేపల్లి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పనులు నిలుపుదల చేయించి కేసు విచారిస్తున్నారు. ఒకపక్క గుంటూరు ఛానల్‌లో అపార్టుమెంట్ల నుంచి వస్తున్న వ్యర్థాలను నిలుపుదల చేయాలని గురువారం డిఇ కృష్ణ స్పందించిన విషయం తెలిసిందే. ఇది జరిగిన గంటల వ్యవధిలోనే ఎప్పుడో నిర్మించబోయే తన ఇంటి డ్రెయినేజీ కోసం గుంటూరు ఛానల్ కట్టను తవ్వడం స్థానికంగా చర్చనీయాంశమైంది.

ముఖ్యమంత్రి పర్యటనకు శరవేగంగా ఏర్పాట్లు

ప్రజాశక్తి - తుళ్లూరు

ఈ నెల 24న రాజధాని అమరావతిలోని కృష్ణాయ పాలెం వద్ద ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గృహ నిర్మాణాలకు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం వెంకటపాలెంలోని వెంకటేశ్వర స్వామి గుడి ఎదురుగా జరిగే బహిరంగ సభలో పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం సిఆర్‌డిఎ కమిషనర్ వివేక్ యాదవ్ సభా వేదిక, ఇతర ఏర్పాట్లను పరిశీలించారు.అధికారులకు తగు సూచనలు చేశారు. ముందుగా వెంకటపాలెంలోని మంతెన సత్యనారాయణ ఆశ్రమం వద్ద వాహనాల పార్కింగ్ పనులను పరిశీలించారు. అనంతరం వెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలో యుద్ధప్రాతిపదికన జరుగుతున్న ముఖ్యమంత్రి వేదిక, సభాస్థలిని పరిశీలించారు. వి ఐ పి లతో పాటు సభకు వచ్చేవారు సౌకర్యవంతంగా కూర్చుని కార్యక్రమాన్ని వీక్షించే ఏర్పాట్లను గురించి అధికారులకు సూచనలు చేశారు.హెలిప్యాడ్ పనులను పరిశీలించి ఏర్పాట్లను ఎప్పటికప్పుడు ప్రత్యేక పరిశీలన జరపాలని సిఆర్‌డిఎ ముఖ్య ఇంజనీర్లు సిహెచ్ ధనుంజయ,జి వి వళ్లంరాజును ఆదేశించారు.

సోషల్ ఇన్ ఫ్రా ప్రాజెక్టుల వద్ద ఏర్పాట్ల పరిశీలన

అమరావతిలో సెంటు స్థలాలకు సంబంధించిన 15 లే అవుట్లలో రూ 72.06 కోట్లతో నిర్మాణం చేపట్టనున్న సోషల్ ఇన్ ఫ్రా ప్రాజెక్టులకు సంబంధించి కృష్ణాయపాలెం లే అవుట్ లో జరుగుతున్న శంకుస్థాపన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ లే అవుట్ లో షేర్ వాల్ పద్ధతిలో నిర్మిస్తున్న గృహాన్ని పరిశీలించారు. సిఎం జగన్ మోహన్ నవులూరు వద్ద మొక్కలు నాటే కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. మొక్కల ఏర్పాటుపై లాండ్ స్కేప్ అండ్ ఎన్విరాన్ మెంట్ సహాయ సంచాలకులు ఎం.హరిప్రసాద్, ఉద్యానవన శాఖాధికారి ఎ.శివరామక్రిష్ణకు పలు సూచనలు చేశారు. అనంతరం స్మార్ట్ సిటీ ప్రాజెక్టు ద్వారా నిర్మించిన మల్కాపురం మండల పరిషత్ పాఠశాలను స్వీయ పర్యవేక్షణ జరిపారు. కార్యక్రమంలో సిఆర్‌డిఎ అదనపు కమిషనర్ అలీం బాషా పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న సిఆర్‌డిఎ కమిషనర్ వివేక్ యాదవ్

ఎస్ఆర్ఎంలో హెచ్‌డిఎఫ్‌సి స్మార్ట్ బ్రాంచ్ ప్రారంభం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ఎపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ప్రాంగణంలో శుక్రవారం హెచ్ డిఎఫ్‌సి స్మార్ట్ బ్రాంచ్‌ని విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్ కుమార్ అరోరా ప్రారంభించారు. విజయవాడ రీజియన్‌లో మొట్టమొదట ఏర్పాటు చేసిన స్మార్ట్ బ్రాంచి ఇదే కావడం విశేషం. ఈ సందర్భంగా మనోజ్ కుమార్ అరోరా మాట్లాడుతూ, అధునాతన సాంకేతిక పరి జ్ఞానంతో ఈ బ్రాంచ్‌ను వర్సిటీలో ఏర్పాటు చేయడం అభి నందనీయమన్నారు. బ్యాంకు సేవలను ఉద్యోగులు సద్వి నియోగం చేసుకోవాలని కోరారు. విశిష్ట అతిథిగా హాజరైన హెచ్‌డిఎఫ్‌సి సర్కిల్ హెడ్ శంకరముత్యం మాట్లాడుతూ, ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఉద్యోగులతో పాటు పరిసర గ్రామాల ప్రజలందరూ బ్యాంకు సేవలను ఉపయోగించుకోవచ్చని, అన్ని రకాల బ్యాంకు సేవలూ అందుబాటులో ఉం టాయన్నారు. ఉద్యోగులకు హౌసింగ్ లోన్లు, విద్యార్థులకు విద్యా రుణాలను అందించేందుకు లక్ష్యాలను నిర్దేశించుకు న్నామని వివరించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ గౌరవ సలహాదారు డాక్టర్ వీఎస్ రావు, రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్. ప్రేమ్ కుమార్. సీఎస్ఏవో సుమ, హెచ్‌డిఎఫ్‌సి మేనేజర్లు శిరీష, నాగరాజు, ఉద్యోగులు పాల్గొన్నారు.

హెచ్ డిఎఫ్‌సి స్మార్ట్ బ్రాంచ్‌ని ప్రారంభిస్తున్న వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్ కుమార్ అరోరా

వైద్య ఖర్చుల కోసం ఆర్థికసాయం

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఎంటిఎంసీ పరిధిలోని వడ్డేశ్వరం గ్రామానికి చెందిన వడ్డేశ్వరం రాణి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతోంది. తమ వైద్య ఖర్చుల కోసం మంగళగిరి శాసనసభ్యులు ఆళ్ళ రామకష్ణారెడ్డిని సహాయం కోరగా, స్పందించిన ఎమ్మెల్యే ఆర్కే వడ్డేశ్వరం వైఎస్ఆర్సిపి గ్రామ నాయకుల ద్వారా 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని శుక్రవారం బాధితురాలకి అందజేశారు. కార్యక్రమంలో వైసిపి తాడేపల్లి మండల నాయకులు కత్తిక రాఘవ రావు, వైఎస్ఆర్సిపి గ్రామ నాయకులు గొడవర్తి శ్రీనివాసరావు, వడ్డేశ్వరం లక్ష్మణ్, షేక్ మీరాశ, చిలువూరి కరుణాకర్, గుడిసె రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేస్తున్న వైసిపి నాయకులు

ఎన్‌సిసిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

వర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ఎన్ సి సి లో ఉత్తమ ప్రతిభ కనబరిచారని ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య పి. సిద్దయ్య శుక్రవారం తెలిపారు. ఎన్ సి సి లో 'సి', 'బిగేడులు పొందిన కళాశాల విద్యార్థులను ప్రశంసించారు. ఉత్తమ గ్రేడులు సాధించిన విద్యార్థులను ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య పి . రాజశేఖర్ అభినందించారు.

23న సరికొత్త వైద్య విధానంతో చికిత్స

ప్రజాశక్తి-తాడేపల్లి

పట్టణంలోని సుందరయ్యనగర్ మానససరోవరం ఆశ్రమంలో ఈ నెల 23వ తేదీ ఆదివారం జర్మనీ సరికొత్త వైద్య విధానాన్ని ఈ ప్రాంత ప్రజలకు అందించనున్నట్లు ఆశ్రమం నిర్వాహకులు కళ్లం రామిరెడ్డి తెలిపారు. ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేని గ్లోబర్ బహుమతి పొందిన క్వాంటమ్ సిద్ధాంతం ఆధారంగా ఈ వైద్య విధానం రూపొందించినట్లు తెలిపారు.శారీరక,మానసిక సమస్యలతో ఇబ్బంది పడుతున్న వారికి ఫ్రీక్వెన్సీ థెరపీతో చిన్నపాటి పరికరంతో జబ్బులను తగ్గించవచ్చని, అందుకు ఫ్రీక్వెన్సీ థెరపిస్టు డాక్టర్ రవినారాయణ (ఎండి హైదరాబాద్) వస్తున్నారని తెలిపారు. ఈ అవకాశాన్ని ఈ ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 9297252797, 9959148 406 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

నిరుపేద కుటుంబానికి నిత్యావసరాలు

ప్రజాశక్తి - మంగళగిరి

ఎమ్మెల్యే ఆళ్ల రామ కృష్ణారెడ్డి సహకారంతో స్థానిక బాపనయ్యనగర్‌కు చెందిన నిరుపేద ఎ.తిరుపతమ్మకు శుక్రవారం వైసిపి నాయకులు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. వైసిపి నాయకులు ఎం.మల్లేశ్వర రావు, ఎండి ఫిరోజ్, ఎస్.సునీత, ఎం.సుధారాణి పాల్గొన్నారు.

టిఫిన్ బండి అందజేత

ప్రజాశక్తి-తాడేపల్లి

పెనుమాకకి చెందిన ఎస్‌కె మహబూబ్ బి సొంత టిఫిన్ బండి లేక చిన్నబల్ల మీద ప్రతిరోజూ వ్యాపారం చేసుకుని జీవనం సాగిస్తోంది. తనకు టిఫిన్ బండి ఇప్పిం చాలని స్థానిక వైసిపి నాయకులను కోరింది. ఈ మేరకు స్పందించిన ఎమ్మెల్యే ఆర్‌కె సదరు మహిళకు స్థానిక నాయకుల ద్వారా శుక్రవారం టిఫిన్ బండి అందజేశారు.

రేపు కాపు వివాహ పరిచయవేదిక

ప్రజాశక్తి-తెనాలి

స్థానిక కొత్తపేటలోని రాధాకృష్ణ కల్యాణ మండపంలో ఈనెల 23న కాపు వధూవరుల వివాహ పరిచేయ వేదిక నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తన్నీరు శివశంకర్ శుక్రవారం తెలిపారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 వరకూ పరిచయ వేదిక కొనసాగుతుందని, పట్టణ పరిసర ప్రాంత కాపు సంఘీయులు ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని సూచించారు. వివరాలకు 9848366711 ఫోన్ నెంబరులో సంప్రదించాల్సిందిగా కోరారు.

విజ్ఞాన్స్ యూనివర్సిటీ అధ్యాపకుడికి పీహెచ్‌డీ

ప్రజాశక్తి-గుంటూరు

వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీ, ఈసీఈ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ దెందుకూరి లక్ష్మీ శ్రీనివాస్‌కు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగంలో తమ యూనివర్సిటీ పీహెచ్‌డీ పట్టా అందించి ందని వర్సిటీ వీసీ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ తెలిపారు. 'ఏ నావల్ ఫీచర్ సెట్ ఎక్స్‌ట్రాక్షన్ ఫర్ అనాలసిస్ అండ్ క్లాసిఫికేషన్ ఆఫ్ ఎమోషనల్ స్పీచ్ సిగ్నల్స్' అనే అంశంపై ఆయన పరిశోధన చేశారని తెలియజేశారు. శ్రీనివాస్‌కు విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ప్లానింగ్ అండ్ మోనిటరింగ్ డీన్, ఈసీఈ డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్ డాక్టర్ షేక్ జాకీర్ హుస్సేన్ గైడ్‌గా వ్యవహరించారన్నారు. లక్ష్మీశ్రీనివాస్‌ను ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

చిప్స్ కాలేజీకి ఔషధ పరిశీలనా ప్రయోగశాల గుర్తింపు

ప్రజాశక్తి-గుంటూరు

అధికారి నుండి గుర్తింపు పత్రాన్ని అందుకుంటున్న ప్రిన్సిపాల్ విద్యాధర

చేబ్రోలు హనుమయ్య ఫార్మసీ కళాశాలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'ఔషధ పరిశీలనా ప్రయోగశాల' గా గుర్తింపును మంజూరు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సూర్యదేవర విద్యాధర తెలిపారు. ఈ సందర్భంగా విద్యాధర మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వానికి చెందిన సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్, రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ సంయుక్తంగా తమ కళాశాలలోని డ్రగ్ అనాలసిస్ ల్యాబ్‌ను, అందులో అత్యాధునిక ఔషధ విశ్లేషణా పరికరాలను పరిశీలించటంతోపాటు, ఆ ప్రయోగశాలలో డ్రగ్ అనలిస్ట్‌లుగా బాధ్యతలు నిర్వహిస్తున్న సుశిక్షితులైన తమ కళాశాల సిబ్బంది అర్హతలను పరిశీలించిన అనంతరం ఈ ఔషధ పరిశీలనా ప్రయోగశాల అనుమతిని మంజూరు చేసినట్లు డాక్టర్ విద్యాధర తెలిపారు. ఈ అనుమతితో ఫార్మా రంగ పరిశ్రమలలో తయారయ్యే ఏ విధమైన ఔషధం యొక్క డోసేజ్‌ను కానీ, అదే విధంగా ఫార్మా కంపెనీలలో తయారైన జనబాహుళ్యంలో చెలామణీలో ఉన్న ఔషదాలలోని కెమికల్ సబ్‌స్టాన్సెస్‌నైనా విశ్లేషణాత్మకంగా తెలుసుకునే వీలు ఈ ల్యాబ్ ద్వారా సాధ్యపడుతుందని డాక్టర్ విద్యాధర్ తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ విద్యాధర ఆంధ్రప్రదేశ్ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. తమ కళాశాలకు ఔషధ పరిశీలనా ప్రయోగశాలగా గుర్తింపు లభించిన సందర్భంగా కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, కార్యదర్శి డాక్టర్ సి.ఎన్.శ్రీనివాస్, కళాశాల కోశాధికారి రాయపాటి గోపాలకృష్ణ హర్షం వ్యక్తం చేశారు.

విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలి : ఎమ్మెల్సీ కెఎస్

ప్రతిభ చాటిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేత

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

విద్యార్థికి బహుమతి అందజేస్తున్న ఎమ్మెల్సీ కెఎస్

విద్యార్థులు చిన్ననాటి నుండే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చు కోవాలని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణ రావు తెలిపారు. శుక్రవారం చినకాకాని హైస్కూలులో పదవ తరగతిలో ప్రతిభ చాటిన విద్యార్థు లకు ప్రోత్సాహక నగదు బహుమతులను ఆయన అంద జేశారు. ఈసందర్భంగా సభలో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతు సింహాద్రి బసవపున్నయ్య జయంతి సందర్భంగా నగదు ప్రోత్సాహకాలను అందించడం అభినందనీయమన్నారు. బసవ పున్నయ్య చిన్ననాటి నుండి ఆట పాటల్లో ముందు ఉండటమే కాకుండా సమాజ హితం కోసం చిన్న వయసులోనే పరితపించేవాడని పేర్కొన్నారు. విద్యార్థులు కష్టపడే తత్వం అలవర్చుకొని క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కె వి ఎస్ సాయి ప్రసాద్ మాట్లాడుతూ ర్యాంకుల కంటే సంపూర్ణ మనిషిగా ఎదగడమే ముఖ్యమన్నారు. పరిపూర్ణమైనటువంటి విద్యార్థిగా తయారు కావాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతూ సమాజంలో ఎదురవుతున్న సవాళ్లను అధ్యయనం చేస్తూ సామాజిక స్పృహను కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు, ఎస్ ఎస్ చెంగయ్య, ఎం.రవి, సీనియర్ నాయకులు జెవి రాఘవులు, పిల్లలమర్రి బాలకృష్ణ, మాజీ ఎంపిటీసీ సభ్యులు ఈదా ప్రతాపరెడ్డి, అదిశేఖర్, తమ్మ ప్రసాద్ రెడ్డి, బి. కోటేశ్వరి, నిర్మల, ఎస్. సుమ, ఆళ్ల సాంబీ రెడ్డి పాల్గొన్నారు.

మెదడు ఆరోగ్యంపై ఏపీ ఎన్ఎస్ఎ అవగాహన

ప్రజాశక్తి-గుంటూరు

ప్రపంచ మెదడు దినోత్సవాన్ని (జులై 22) పురస్కరించుకొని శుక్రవారం ఎపి న్యూరో సైంటిస్ట్స్ అసోసియేషన్, ఎన్ఎస్ఎ గుంటూరు వారు నగరంలోని వివిధ హాస్పిటల్స్‌లో, విద్యాసంస్థల్లో మెదడు ఆరోగ్యం పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే కరపత్రాలు, సోషల్ మీడియా ద్వారా అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఎపిఎన్ఎస్ఎ ప్రెసిడెంట్ డాక్టర్ పి.విజయ తెలిపారు. వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ న్యూరాలజీ వారు ఈ ఏడాది 'బ్రెయిన్ హెల్త్ అండ్ డిజేబిలిటీ లీవ్‌నో వన్‌బి హైండ్' ప్రతిపాదించగా, ఇండియన్ అకాడమీ ఆఫ్ న్యూరాలజీ వారు స్వీకరించారన్నారు. మెదడు సంబందిత రుగ్మతలు సర్వసాధారణం అని, పుట్టినప్పటి నుంచి వృద్ధాప్యం వరకూ ఎవరికైనా రావచ్చని, ఈ మెదడు సంబంధిత రుగ్మతలు అంగవైకల్యానికి ప్రధాన కారణమని, మరణానికి రెండో కారణమన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రపంచ వ్యాప్తంగా 100 కోట్ల మందికిపైగా ప్రజలు నరాల సంబంధిత వైకల్యంతో జీవిస్తున్నారన్నారు. మెదడు, నరాల వ్యాధుల్లో పక్షవాతం 42శాతం, మైగ్రేన్ 16.3శాతం, డిమెన్షియా 10.4 శాతం, మెదడువాపు 7.9 శాతం, మూర్ఛ 4.9 శాతం సంభవిస్తున్నాయని వివరించారు. ఇతర ముఖ్యమైన వ్యాధులు సెరిబ్రల్ పాల్సీ, పార్కిన్‌సన్స్ వ్యాధి, మల్టిపుల్ స్కెరోసిస్, ఫెరిఫెరల్ న్యూరోపతి, బ్రెయిన్ ట్యూమర్, ట్రామాటిక్ బ్రెయిన్ ఇంజూరి మొదలైనవన్నారు.అయితే సరైన మెదడు ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవటం ద్వారా అనేక నరాలు, మెదడుకు సంబంధించిన రుగ్మతలను నివారించొచ్చని, చికిత్స చేయొచ్చని, పూర్వ స్థితికి తీసుకురావచ్చని అన్నారు. మానసిక, సామాజిక, శారీరక శ్రేయస్సు కోసం మెదడు ఆరోగ్యం చాలా ముఖ్యమైదని, మన మెదడును రక్షించే చిట్కాలు, సమతుల్య ఆహారం, సాధారణ శారీరక శ్రమ, ప్రశాంతమైన నిద్ర, ఆరోగ్యకరమైన జీవనశైలి, సానుకూల ఆలోచనలు, అభిరుచులు అన్నీ శరీరాన్ని, మనస్సును చురుకుగా ఉంచుతాయని డాక్టర్ విజయ తెలిపారు.

ఐక్య పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

- రైతు సంఘాల అఖిల పక్ష సమావేశంలో వక్తలు
- ఎకరాలకు రూ.10 వేలు సాగుసాయం చేయాలని తీర్మానం
- దశలవారీ ఆందోళనకు రౌండ్‌టేబుల్ సమావేశం పిలుపు

రౌండ్‌టేబుల్ సమావేశంలో అభివాదం చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి - చిలకలూరిపేట

దుర్భర జీవన పరిస్థితులు ఎదురైనప్పటికీ వ్యవసాయం చేసి ప్రజలకు ఆహారాన్ని అందిస్తున్న రైతుల్ని ఆదుకునేందుకు ప్రభుత్వాల్లో చిత్తశుద్ధి లోపించిందని, దీని ఫలితంగానే రైతాంగం వ్యవసాయానికి దూరమవుతున్నారని అఖిలపక్ష రైతు సంఘాల నాయకులు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో రైతు సంఘం ఆధ్వర్యంలో అఖిలపక్ష రైతు సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు హాజరైన రౌండ్‌టేబుల్ సమావేశానికి పల్నాడు జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి బాబురావు అధ్యక్షత వహించారు. కాంగ్రెస్‌పార్టీ చిలకలూరిపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎం రాధాకృష్ణ మాట్లాడుతు స్వామినాథన్ కమిటీ సిఫార్సులు అమలు చేయాలన్నారు. ఎకరాకు రూ.10వేలు సాగు సాయం అందించాలన్నారు. రైతు సంఘం పట్టణ అధ్యక్షులు బొల్లు శంకరరావు మాటాడుతు రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న కేంద్ర ప్రభుత్వం వాగ్దానం నేటికీ ఆచరణకు నోచుకోలేదన్నారు. సాగు ఖర్చులు పెరుగుతూనే ఉన్నాయని, కౌలు రైతు కూడా వ్యవసాయాం చేయలేని దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణా రాష్ట్రంలో ప్రకటించిన విధంగానే మన రాష్ట్రంలో కూడా రైతులకు ఎకరాకు రూ.10వేలు సాగు సాయం అందిం చాలని డిమాండ్ చేశారు. చిన్న, సన్నకారు రైతులు, కౌలు రైతులు ప్రకృతి విపత్తులు సంభవించి, రుణభారం అధికమైనపుడు ఆత్మహత్యలకు పాల్పడుతున్నా రన్నారు. సాగు సాయం అందించే విషయాన్ని ప్రభుత్వం తక్షణం స్పందించాలన్నారు. సిపిఐ పల్నాడు జిల్లా అధ్యక్షులు తాళ్లూరు బాబురావు మాట్లాడుతు పెరుగుతున్న వ్యవసాయ ఉత్పత్తి ఖర్చులను దృష్టిలో పెట్టుకుని అన్ని రకాల విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, ఉపకరణాలు 90శాతం సబ్సిడీకి అందజేయాలన్నారు. నల్లమడ రైతు సంఘం అధ్యక్షులు డాక్టర్ కొల్లా రాజమోహన్‌రావు మాట్లాడుతు సాగు నీటి కోసం రైతులు రోడ్డెక్కి నినదిస్తుంటే ప్రభుత్వానికి చీమ కుట్టినట్టైయినా లేదన్నారు. గుంటూరు ఛానల్ విషయంపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించాలని కోరితే ప్రభుత్వం అమానుషంగా వ్యవహరిస్తుందన్నారు. ఐక్య ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. కార్యక్రమంలో తెలుగు రైతు నాయకులు నాగ పూర్ణచంద్రరావు, కిసాన్ సెల్ నాయకులు మిరియాల వెంకట రత్నం, సిపిఐ నాయకులు నగబైరు రామ సుబ్బయ్య, సిఐటియు నాయకులు పేరు బోయిన వెంకటేశ్వర్లు, ఎం విల్సన్, బిఎస్‌పి నాయకులు నల్లపు కోటేశ్వర రావు, నాయకులు సుంకర హరి బాబు, గొట్టిపాటి రామా రావు, అడపా మోహ నరావు, షేక్ అల్లాబక్షు, వంజా ముత్తయ్య, ఆరాధ్యుల రామకృష్ణ, బి భగత్ సింగ్, చంద్ర కొండలరావు పి లక్షాధికారి పాల్గొన్నారు.

మార్కెట్‌యార్డు డైరెక్టర్లకు మేయర్ అభినందన

ప్రజాశక్తి-గుంటూరు

మేయర్‌కు బొకే అందచేస్తున్న డైరెక్టర్లు

గుంటూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ నూతన పాలకమండలిలో డైరెక్టర్లుగా ఎంపికైన పాతకుంటి సుశీల బాలిరెడ్డి, బొందలపాటి వెంకటేశ్వరరావు (ఇంద్ర), గుడివాడ అరుణ రవీంద్రకుమార్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ అభివద్ధికి, యార్డులో రైతులకు మౌలిక సదుపాయాల కల్పనకు కషి చేయాలని నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు అన్నారు. శుక్రవారం వారు మేయర్‌ను సంపత్ నగర్‌లోని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మేయర్‌ను శాలువా, బొకేతో సత్కరించి, అభినందించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ గుంటూరు మార్కెట్ యార్డ్ ఆసియా ఖండంలోనే అతి పెద్ద మార్కెట్ యార్డ్ అని అటువంటి మార్కెట్ యార్డుకు డైరెక్టర్లుగా నియమితులైన అభ్యర్థులకు అభినందనలు తెలియజేశారు. రైతుల సంక్షేమం కోసం, యార్డు ఖ్యాతిని మరింత అనుమడింప చేసేలా వ్యవహరించాలన్నారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు శ్రీనివాస రెడ్డి, వెంకటరెడ్డి, బాలవెంకటరెడ్డి, బొందలపాటి భాస్కరరావు, గుపాటి భాస్కర్, గ్రంధి హనుమంతరావు, వందవాసి రఘు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి : కలెక్టర్

ఉద్యోగుల స్పందనకు 48 అర్జీలు

ప్రజాశక్తి-గుంటూరు

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ వేణుగోపాలరెడ్డి

ప్రభుత్వం నిర్దేశించిన మేరకు ప్రతి నెల మూడవ శుక్రవారం ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై స్పందన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం కలక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకట శివరామిరెడ్డి, డీఆర్ఓ కె.చంద్ర శేఖరరావుతో కలసి ప్రభుత్వ ఉద్యోగుల నుండి 48 ఫిర్యాదులను స్వీకరించారు. అందిన ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులకు పంపడం జరుగుతుందని, వాటిపై ప్రత్యేక శ్రద్దపెట్టి పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించుకోవటానికి అనేక వేదికలు ఉన్నాయని, కానీ ఉద్యోగులు సమస్యలు పరిష్కరించుకోవటానికి అవకాశాలు తక్కువగా ఉంటాయని చెప్పారు. సిబ్బందికి సంబంధించిన సమస్యలు ఆయా కార్యాలయాల పరిధిలో పరిష్కరించుకుంటే ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వేదిక అవసరం లేదని చెప్పారు. ఉద్యోగులకు కల్పించాల్సిన ఆర్థిక లబ్ధి, సర్వీసు సంబంధిత అంశాలను సకాలంలో పరిష్కరించగలిగితే సదరు ఉద్యోగి మరింత బాధ్యతాయుతంగా పనిచేసే అవకాశం ఏర్పడుతుందన్నారు. జిల్లా అధికారుల పరిధిలో పరిష్కరించలేని అంశాలపై ఉన్నతాధికారులకు ఉత్తరప్రత్యుత్తరాలు జరిపి పరిష్కరించాల్సి ఉంటుందన్నారు. అనంతరం రెవెన్యూ అసోసియేషన్ తరపున జిల్లా సెక్రెటరీ కిరణ్ తదితరులు కలెక్టర్‌కు పుష్ప గుచ్ఛాలు అందచేసి, సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీ సిఇఓ జె.మోహనరావు, సిపిఓ శేషశ్రీ, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ యుగంధర్‌కుమార్, డిసిహెచ్ఎస్ డాక్టర్ హనుమంతరావు, ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ జయరామకష్ణ, సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ మధుసూధనరావు, పశుసంవర్ధక శాఖ జెడి వెంకటేశ్వర్లు, డిపిఓ కేశవరెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ పూర్ణచంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కాంట్రాక్ట్ వర్కర్లకు పెయిడ్ హాలిడేస్ ఇవ్వాలి..

విద్యుత్ కాంట్రాక్ట్ వర్కర్లకు జాతీయ, పండగ సెలవు దినాలకు వేతనంతో కూడిన సెలవు దినంగా పరిగణించి ఇవ్వాల్సిన పెయిడ్ హాలిడేస్‌ను ఇవ్వాలని కోరుతూ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉద్యోగుల గ్రీవెన్స్‌లో అర్జీ అందచేశారు. యూనియన్ జిల్లా అధ్యక్షులు గుంటూరు పవన్ మాట్లాడుతూ విద్యుత్ కాంట్రాక్ట్ వర్కర్లకు గత ఐదు సంవత్సరాల నుండి జాతీయ, పండగ సెలవు దినాలకు ఇవ్వాల్సిన పెయిడ్ హాలిడేస్ పెండింగ్‌లో ఉన్నాయని అనేక మార్లు అధికారులను విన్నవించినా ఫలితం లేకపోయిందన్నారు. న్యాయంగా రావాల్సిన పెయిడ్ హాలిడేస్ ఇప్పించాలని కోరారు. గుంటూరు టౌన్ 1 డివిజన్ పరిధిలోని అన్ని సబ్‌స్టేషన్లు పెయిడ్ హాలిడేస్ బిల్లులను పూర్తి చేసి పంపినా బిల్లులు వేయలేదన్నారు. తక్షణమే ఈ సమస్యపై జిల్లా అధికార యంత్రాంగం చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కె.రాంబాబు, టౌన్-1 డివిజన్ అధ్య క్షులు జి.గంగాధర్, అమ రావతి డివిజన్ కార్యదర్శి టి.వర్మ తది తరులు పాల్గొన్నారు.